# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - శుక్రవారం 11 జూలై 2025 | సంపుటి:9 | సంచిక:194 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


ట్రంప్ సన్‌బాత్ చేసేటప్పుడు..

## దాడి చేస్తాం: ఇరాన్



2

## అమానుషం..

పాఠశాలలో నెలసరి పరీక్షలా?



మహారాష్ట్రలోని థాణె జిల్లాలో ఘటన

2



# పుస్తకం పట్టి... పాఠాలు బోధించి...

ఉపాధ్యాయుడిగా సీఎం చంద్రబాబు విద్యార్థిగా మంత్రి లోకేష్

- డ్రగ్ ఎడిక్షన్ విద్యార్థులకు సీఎం అవగాహన
- విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల పరిశీలన, మార్కులపై ఆరా
- విద్యార్థులతో చంద్రబాబు ఇష్టాగోష్టి
- పాఠశాల విద్యలో తల్లిదండ్రుల పాత్ర, ఉపాధ్యాయుల సహకారంపై చర్చ
- విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్నావంటూ లోకేష్కు సీఎం కితాబు



2

ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా

## భారత్ మారుతుంది

- రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఉద్యానవన రంగం కీలక పాత్ర
- వ్యవసాయ ఉత్పత్తిలో సాధించిన అద్భుతమైన విజయాలు
- డాక్టర్ వైఎస్సార్ హార్టీకల్చరల్ యూనివర్శిటీ 6వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



2



## నిరుపేద కుటుంబానికి హోంమంత్రి అనిత అండ

**అనకాపల్లి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి - బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వర్గాలు ముందుకు

...మిగతా 2లో

జగన్ మాయమాటలు నమ్మేందుకు

## ప్రజలు సిద్ధంగా లేరు

మంత్రి గొట్టిపాటి



**మేదరమెట్ల:** విద్యార్థుల చదువులకు రూ.10వేల కోట్లు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం తమదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో పీటీఎం 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 450 మంది విద్యార్థులకు ఉచితంగా మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. అర్హులందరికీ 'తల్లికి వందనం' నిధులు అందేలా చూడాలని ఆయన ఆదేశించారు. జగన్ మాయమాటలను మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని.. ఒకసారి నమ్మి మోసపోయినందుకే రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.

## గతంలో మనిషిని తొక్కించారు

నేడు మామిడికాయలు తొక్కించారు

- ప్రశ్నించే మనస్తత్వం మీకుంటే చర్చకు రండి
- 659.39 కోట్ల రూపాయలు 30,403 రైతుల ఖాతాలో జమ
- 2024-2025 మొత్తము 4575.32 కోట్ల రూపాయలను 2,01,934 రైతుల ఖాతాలో జమ
- 100 శాతం సొమ్మును రైతుల ఖాతాలలో జమ చేసిన కూటమి ప్రభుత్వం
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, మనంబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఖరీఫ్ మరియు రబీ 2024-25 సీజన్లో 2,01,934 రైతుల వద్ద నుండి 4575.32 కోట్ల విలువగల 19,84,098 మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేయటమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూఒక పార్టీ అధినేత చిల్లర మనస్తత్వంతో గతంలో మనిషిని తొక్కించారు, నేడు చిత్తూరు జిల్లాలో మామిడికాయలు తొక్కించారు.. ప్రశ్నించే మనస్తత్వం మీకుంటే చర్చకు రండి అంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

...మిగతా 2లో



## ఏపీలో జనగణనకు ప్రభుత్వం పచ్చ జెండా

**అమరావతి:** రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది.

కాగా.. భారత జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది.



## శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో భక్తుల సందడి

**మంత్రాలయం, జూలై 10 (మనం న్యూస్):** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శ్రీ మఠంలో సందడి నెలకొంది. గురువారం స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీ మఠం అధికారులు చర్యలు చేపట్టారు.

## ఆ విద్యార్థులందరికీ ఐఐటీ, నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్

మంత్రి నారాయణ కీలక నిర్ణయం



**అమరావతి:** గురుకులాలు, గిరిజన, ఎస్సీ హాస్టళ్ల విద్యార్థుల విషయంలో మంత్రి నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయా విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. మంత్రి డీబీవీ స్వామితో ఏపీ సచివాలయంలో చర్చలు జరిపిన అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఐఐటీ, నీట్ లో స్వల్ప మార్కుల తేడాతో సీట్లు రాని విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఫ్రీ గా కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కోచింగ్ సమయంలో విద్యార్థులు ఫ్రీ భోజనం, ఫ్రీ హాస్టల్ సౌకర్యాలు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీశైలంలో శాకంభరీ ఉత్సవం

కూరగాయలు పండు ఆకు కూరలతో ప్రత్యేక అలంకారం



**శ్రీశైలం, జులై 10, మనం న్యూస్:** శ్రీశైల మహా క్షేత్రంలో ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శ్రీ భ్రమరాంభికా దేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం వైభవంగా నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావుతెలిపారు. గురువారం ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శాకాంభరీ ఉత్సవానికి సుమారు 3000 కేజీలకు పైగా 40 రకాల కూరగాయలు, 100 గుమ్మడికాయలు, 2000వేలనిమ్మకాయలు, ఆకు కూరలు, పండ్లతో అమ్మవారి గర్భాలయము, దేవాలయ

...మిగతా 2లో

## విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుంది

- కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండబోతున్నాయి
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజిభరత్



**కర్నూలు, జూలై 10మనం న్యూస్:** విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం 2.0 సందర్భంగా కర్నూలు టౌన్ మోడల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంత్రి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ... విద్య మన భవిష్యత్తుని నిర్ణయిస్తుందని, విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకునే కోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా

...మిగతా 2లో

# పుస్తకం పట్టి... పాఠాలు బోధించి...



**విజయవాడ/కొత్తచెరువు, మనంబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహిస్తోంది.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కార్యక్రమం జరుగుతోంది. ఈక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన ఉపాధ్యాయుడి అవతారమెత్తి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ కూడా పాల్గొన్నారు. అయితే చంద్రబాబు పాఠాలు బోధిస్తున్న క్రమంలో విద్యార్థిగా మారిపోయిన మంత్రి నారా లోకేష్.. విద్యార్థుల మధ్యే కూర్చొని ఆ క్లాస్ విన్నారు.

పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు గ్రామంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్లో పాల్గొన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్.. అయితే, ఉపాధ్యాయుడిగా మారారు ముఖ్యమంత్రి చంద్రబాబు.. పీటీఎం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యా బోధన చేశారు.. వనరుల అనే సబ్జెక్ట్ పై విద్యార్థులకు క్లాస్ తీసుకున్నారు.. అయితే, విద్యార్థులతో కలిసి పాఠాలు విన్నారు మంత్రి నారా లోకేష్.. ఆ తర్వాత విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి.. మార్కులపై ఆరా తీశారు సీఎం.. తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఫొటోలు దిగార. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ మార్పులన్నింటినీ తీసుకొచ్చినందుకు మంత్రి లోకేష్ని ఏపీ సీఎం ప్రసంశలు కురిపించారు.

**ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు చెప్పిన చంద్రబాబు..**

పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి బి సెక్షన్కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు 'వనరులు' అనే సబ్జెక్ట్పై క్లాస్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముందు బెంచీలో కూర్చొని వారు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులతో సైతం మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్కు గైర్హాజరైన విద్యార్థులకు సంబంధించి తల్లిదండ్రులకు ఆగస్టు నుంచి మెసేజ్ రూపంలో తెలియజేస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ తెలిపారు. మానవ వనరులు అంటే ఏమిటి, సహజ వనరులు, పునరుత్పాదక వనరులు, పునరుత్పాదకం కాని వనరులపై విద్యార్థులకు ముఖ్యమంత్రి పాఠాన్ని బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి.. వారి నుంచి సమాధానాలు రాబట్టారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని వారికి దిశానిర్దేశం చేశారు.

**చంద్రబాబుతో విద్యార్థులు ఇష్టాగోష్టి**

ముందుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల.. ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం హాజరు తదితర అంశాలతో కూడిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పి. రిహాన్ బాష, పి. జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను ఆయన పరిశీలించారు.

**మంత్రి లోకేష్కు సీఎం ప్రసంశలు**

భవిష్యత్లో విద్యార్థులు ఏం కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగి తెలుసుకున్నారు. పోలీస్, డాక్టర్, ఐఏఎస్, క్రికెట్ ప్లేయర్లు కావాలనుకునే వారు చేతులు పైకి ఎత్తాలని సూచించారు. వారంతా తమ లక్ష్యాన్ని చేతులుపైకి ఎత్తి చెప్పారు. విద్యార్థులకు ఆశయం ఉండాలని.. ఆశయ సాధన కోసం ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని మార్గదర్శనం చేశారు. అందరికీ గుడ్ లక్.. ఆల్ ది బెస్ట్ చెప్పారు. రాజకీయ నాయకులు కావాలనుకునే వారు చేతులు ఎత్తాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అడగగా.. ఎవరూ చేయిపైకి ఎత్తలేదంటూ నవ్వులు పూయించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. నారా లోకేష్ బాగా చదువుకున్నారు. మంత్రి అయ్యారు. తల్లికి వందనం అమలు చేశారా? లేదా?.. పాఠశాలల్లో మార్పులు తీసుకు వచ్చారంటూ ఆయనను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. మార్కులపై ఆరా తీశారు. తదుపరి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఫోటోలు దిగారు.

# నిరుపేద కుటుంబానికి హోంమంత్రి అనిత అండ

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హోం మంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు హోం మంత్రి. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు.

యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను కొనిచ్చారు మంత్రి. అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హోంమంత్రి భుజాన వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు.

2012లో జరిగిన రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. ఈక్రమంలో వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నాడు బాబ్జి. బాబ్జి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ దీనస్థితి విని మంత్రి చలించిపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన మహాయజ్ఞం 'జీరో పావర్టీ - %ూ%4 -మార్గదర్శి - బంగారు కుటుంబం' ద్వారా బాబ్జి కుటుంబానికి హోంమంత్రి అండగా నిలిచారు. తమకు అండగా నిలబడి, ఆర్థిక సాయం అందించిన హోంమంత్రి అనితకు బాబ్జి - లక్ష్మి దంపతులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# గతంలో మనిషిని తొక్కించారు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులను అధిగమించి రైతులకు మేలు చేసేందుకు, వారికి కష్టం రాకుండా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. ధాన్యం కల్లాలను సందర్శించినప్పుడు మనం చెప్పులు లేకుండా.... కల్లా లోకి వెళ్లి ధాన్యం రాశులను పరిశీలిస్తాం అది రైతులకు మనం ఇచ్చే గౌరవ మని తెలిపారు. తాడు ఒక పార్టీ అధినేత చిత్తూరు జిల్లా పర్యటనలో ఐదు ట్రాక్టర్లతో రెడీ చేసుకున్న పంటను దొంగ చాటుగా తీసుకువచ్చి రోడ్డుపై మామిడి కాయలు పోసి కేవలం ఫోటోలు కోసం వీడియోలు కోసం రైతు పండించిన పంటను ట్రాక్టర్లతో తొక్కేయడం దుర్మార్గం అన్నారు. రాజకీయాల్లో ప్రశ్నించే మనస్తత్వం ఉంటే, రైతు పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకు రండి అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అద్భుతంగా, పారదర్శకంగా చేసిన ధాన్యం కొనుగోలు, గతంలో మీరు రైతులను ఏ విధంగా ఆదుకున్నారు చర్చిద్దామన్నారు. వ్యక్తిగత విమర్శలు, పోలీస్ పై దాడులు... వ్యవస్థలో ఉన్న వ్యక్తులను బెదిరించడం... ఎస్పీ స్థాయి, డిఎస్పీ స్థాయి అధికారులను బెదిరించడం... కాలు నరుకుతాం, చేతులు నరుకుతాం అంటూ.. ప్రజలకు ఇచ్చే మెసేజ్ ఇదేనా అని ప్రశ్నించారు. రైతులను కలవాలి ... వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి.. శాసనసభలో చర్చించాలి... ఇది ఒక రాజకీయ పార్టీ అధినేతగా మీరు చేయవలసిన పని అంటూ సలహా ఇచ్చారు.. రాష్ట్రంలో శాంతిభద్రతల విగాతం కలిగించేలా ఎవరు ఏ ప్రయత్నాలు చేసినా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.. ప్రజలను, రైతులను, మహిళలను రక్షించే విధంగా ప్రభుత్వం బాధ్యతలు తీసుకుంటుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధముగా ధాన్యము కొనుగోలు చేసిన 24గం నుంచి 48గంల లోపే నగదు రైతుల యొక్క ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగినది. ధాన్యం కొనుగోలు బకాయిల నిమిత్తం ది.10-07-2025 న రూ.659.39 కోట్ల రూపాయలను 30,403 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. దేశంలో మొదటిసారి2024-2025 మొత్తము ఇప్పటివరకు 4575.32 కోట్ల రూపాయలను 2,01,934 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. 100 శాతం సొమ్మును రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగిందని తెలిపారు. గడిచిన రబీ కాలంలో 2021-22-సంవత్సరములు 2,29,248 రైతుల నుంచి 26,23,535 కోట్ల రూపాయల విలువ గల 5,099.62 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగింది. రబీ 2022-23 సంవత్సరములు 1,58,784 రైతుల నుంచి 2,884.04 కోట్ల రూపాయల విలువ గల 14,12,881 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగింది. రబీ 2023-24 సంవత్సరములు 1,32,859 రైతుల నుంచి 2,763.86 కోట్ల రూపాయలు విలువగల 12,64,845 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఖరీఫ్ సీజన్లో 2024-25కు గాను 5,65,662 మంది రైతుల నుండి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల వరిని సేకరించారు, దీని విలువ రూ.8282.27 కోట్లు. 24 - 48 గంటల్లోపు 5,65,662 మంది రైతులకు మొత్తం రూ.8282.27 కోట్లు రూపాయలు చెల్లించడం జరిగింది. మొత్తం 24.31 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యమును (3.72 లక్షల మెట్రిక్ టన్నుల ఇఖఇ: 20.59 లక్షల మెట్రిక్ టన్నులు) స్వీకరించడం జరిగినది. గడిచిన ఖరీఫ్ పంట కాల వివరములు: ఖరీఫ్ 2021-22 కాలంలో 5,79,403 రైతుల నుంచి 7,846.13 కోట్ల రూపాయల విలువ గల 40,31,652 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఖరీఫ్ 2022-23 కాలంలో 6,39,510 రైతుల నుంచి 7,222.10 కోట్ల రూపాయల 35,36,136 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఖరీఫ్ 2023-24 కాలంలో 4,97,907 రైతుల నుంచి 6,549.15 కోట రూపాయిలు విలువ గల 29,97,063 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

# శ్రీశైలంలో శాకంభరీ ఉత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ముఖ్యంగా వంకాయ, బెండ, దొండ, కాకర, బీర, సొర, చిక్కుడు, గోరుచిక్కుడు, ముల్లంగి, కందదుంప, గుమ్మడి, బంగాళదుంప క్యాప్సికమ్, క్యారెట్, క్యాబేజి, క్యాలిఫ్లవర్, అరటి, నిమ్మ, టమాట, పచిమిర్చి, మునగ, పచ్చి బఠాని, దొస, కీరాదోసకాయలతో పాటు కరివేపాకు కొత్తిమీర పుదీనా చుక్కకూర తోటకూర పాలకూర చామకూర పొన్నగంటి మెంతి వంటి పలు రకాల ఆకు కూరలు మరియు ఆపిల్, ఆరెంజ్, బత్తాయి నారింజ, ధానిమ్మ, మొక్కజొన్న, పనస, ద్రాక్ష, చెర్రీ, అలనేరేడు, బొప్పాయి, అరటి, పైనాపిల్ పండ్లతోపాటునిమ్మకాయలు బాదంకాయలతో మాలలుగా చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవంలో భాగంగా సప్తమాత్రికలకు, రాజరాజేశ్వరి అమ్మవారితో పాటు గ్రామ దేవత అంకాళమ్మకు కూడా ప్రత్యేక అలంకరణ చేసి పూజలు అభిషేకాలు చేశారు. శాకాంభరీగా దర్శనమిచ్చే అమ్మవారిని కొలువడంతో కరువుకాటకాలు నివారించబడు తాయని పురాణాలలో లిఖించినట్లు వేదపండితులు అర్చకులు తెలిపారు.

# ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా భారత్ మారుతుంది

**గన్నవరం, జూలై 10 (మనం న్యూస్):** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరంలో గురువారం నాడు డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చరల్ యూనివర్శిటీ 6వ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నరు, విశ్వ విద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించి, డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (ఐకార్-నార్మ్) డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిధిగా హాజరయి స్నాతకోత్సవ ఉపన్యాసం చేశారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఉప కులపతి కే గోపాల్ ఘన స్వాగతం పలికారు. స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరం వెలుపల పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన ప్రజా మందిరంలో అకడమిక్ కౌన్సిల్ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగారు. తదుపరి ఆయనను ప్రత్యేక పోలీసు బ్యాండ్ మేళంతో వేదిక వద్దకు ఆహ్వానం పలికారు. విశ్వవిద్యాలయ కులపతి అనుమతితో ఉపకులపతి డాక్టర్ కె.గోపాల్ స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్ ను ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరంలో బంగారు పతకాలు సాధించిన వారు 10 మంది, 38 మంది పీ హెచ్ డీ స్కాలర్లు, 119 మంది పీజీ, 1152 మంది బీఎస్సీ (హానర్స్) పట్టభద్రులకు డిగ్రీలు ప్రధానం చేశారు. అదేవిధంగా 2023 నుంచి 2025 వరకు అత్యుత్తమ సేవలు అందించిన వెంకటరామన్న కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ వి దీప్తి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా లలిత కదరి, ఉత్తమ పరిశోధన శాస్త్రవేత్తగా వి శివకుమార్ లకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి మాట్లాడుతూ ఏ విశ్వవిద్యాలయ విద్యా ప్రయాణంలోనైనా స్నాతకోత్సవం ఒక చిరస్మరణీయ సందర్భాన్ని సూచిస్తుందని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగం కావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయాలు జ్ఞానం, వ్యక్తిత్వ నిర్మాణానికి పునాదిగా పనిచేస్తాయని, ఇక్కడ యువ మనస్సులు మనస్సాక్షి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి మూల స్తంభాలుగా పనిచేస్తాయన్నారు. నీతి, విలువలపై ఆధారపడిన విద్య ద్వారా విద్యార్థులు కరుణామయులు, సమర్థులు అని, సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని అందించగల పూర్తి వ్యక్తులుగా రూపాంతరం చెందుతారన్నారు. భారతదేశం క్రమంగా ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా, ప్రపంచ ఆహార సరఫరాకు కీలకమైన సహకారిగా అభివృద్ధి చెందుతోందన్నారు. 2024-25 పంట సంవత్సరంలో, దేశ ఆహార ధాన్యాల ఉత్పత్తి 354 మిలియన్ టన్నుల అపూర్వమైన ఉత్పత్తికి చేరుకుందని, ఇది మునుపటి సంవత్సరం కంటే 6.5 శాతం పెరుగుదలను సూచిస్తుందన్నారు. ఈ పెరుగుదల గోధుమ, వరి, మొక్కజొన్న వంటి కీలక పంటల రికార్డు పంటలను కలిగి ఉందని, ఇది వ్యవసాయ పద్ధతుల్లో గణనీయమైన పురోగతి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులను ప్రతిబింబిస్తుందన్నారు. పోషకాహార భద్రతను నిర్ధారించడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఉద్యానవన రంగం కీలక పాత్ర పోషిస్తూనే ఉందని, జాతీయ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)కి ఈ రంగం సహకారం గణనీయంగా ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు 2024లో జిడిపిలో దాదాపు 16 శాతం వాటాను కలిగి ఉన్నాయని, ముఖ్యంగా, ఉద్యానవన రంగం కూడా గణనీయమైన ఉపాధిని సృష్టిస్తుందని, శ్రామిక శక్తిలో గణనీయమైన భాగం మహిళలదేనని పేర్కొన్నారు. ఉద్యానవన, వ్యవసాయ ఉత్పత్తిలో సాధించిన అద్భుతమైన విజయాలు మన శాస్త్రీయ సమాజం అంకితభావంతో కూడిన రైతుల అవిశ్రాంత ప్రయత్నాలకు నిదర్శనం అన్నారు. ఆవిష్కరణ, స్థితిస్థాపకత పట్ల వారి నిబద్ధత భారతదేశాన్ని ఆహార ఉత్పత్తిలో స్వావలంబన వైపు నడిపించిందని, అయితే, స్థిరమైన పద్ధతులు, సమర్థవంతమైన వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా ఉండటం వంటి సవాళ్లు కొనసాగుతున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడం మన జాతీయ శ్రేయస్సులో అంతర్భాగమైన ఆహారం, పోషక భద్రతను కాపాడుకోవడానికి చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి శ్రీనివాసులు, బోర్డు మెంబర్లు, అకడమిక్ కౌన్సిల్, ఇతర ప్రొఫెసర్లు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిటన్ పార్లమెంట్ లో అవార్డు అందుకున్న శ్రీలక్ష్మి విద్యా సంస్థ చైర్మన్ దీక్షిత్ కు సన్మానం

**కర్నూలు జులై 10మనం న్యూస్:** ఇన్నోవేటర్ ఇన్ ఎడ్యుకేషన్ లో భారత దేశం తరుపున బ్రిటన్ పార్లమెంట్ లో అవార్డు అందుకున్న సర్వేపల్లి విద్యాసంస్థల చైర్మన్ శేశన్న తనయుడు దీక్షిత్ కు గురువారం ఘన సన్మానం చేసిన విద్యార్థి సంఘాల నాయకులు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, ఏపీ ఎస్ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కన్వినర్ రాఘవేంద్ర లు మాట్లాడుతు జిల్లా నుంచి బ్రిటన్ పార్లమెంట్ లో అవార్డు తీసుకోవడం గర్వకారణం అని అన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**మంత్రాలయం ,జూలై 10, మనం న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని మంత్రాలయం నియోజకవర్గం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ అన్నారు .గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలతో ఎక్కువ సమయం గడపాలన్నారు. విద్యార్థులు బాగా చదివి , పాఠశాల కు గ్రామానికి, తల్లిదండ్రులు మంచి పేరు తీసుకురావలన్నారు. అనంతరం 2024- 25 సంవత్సరానికి గాను, క్రీడలలో ప్రతిభ చూపి ముఖ్యంగా జాతీయస్థాయిలో ప్రతి కనబరిచిన ముస్కాన్ కు, మంత్రాలయం సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప రూ . 5వేలు రూపాయలు, రాష్ట్ర స్థాయి



క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థిని లకు మంత్రాలయం టీడీపీ టౌన్ ఇన్చార్జి వరదరాజులు స్పోర్టట్స్ కిట్టు నిమిత్తం రూ. 10 వేల రూపాయలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఎంపీడీవో నూర్జహాన్, ఎమ్మార్వో రమాదేవి, ఎంఈఓ రాగన్న, పాఠశాల కమిటీ చైర్మన్ నర్సింహులు, ఎంపిటిసి బోయ వెంకటేష్, టీడీపీ నాయకులు రాఘవేంద్ర, శివ కుమార్, బిబిసి చిన్న, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉన్నారు.

# పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు తులాభారం..

## శ్రీ మఠానికి బ్యాటరీ వాహనాలు విరాళం



**మంత్రాలయం , జూలై 10,(మనం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు వివిధ ఫల పుష్ప ఫలహారాలు, వస్తువులతో భక్తులు ఘనంగా తులాభారం నిర్వహించారు. అనంతరం కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన గోకుల్ ఎం.ఎస్. రామయ్య పౌండేషన్ వారు శ్రీ మఠానికి రెండు బ్యాటరీ వాహనాలను విరాళంగా అందజేశారు. వీటికి పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించాలని వారికి ఇష్టం లేని విషయం లో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకొని పాఠశాలల్లో తమ పిల్లల చదువు , వ్యవహారం ఏ విధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని తద్వారా పిల్లల కు కావలసిన సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫారమ్స్ ,బ్యాగులు, పుస్తకాలు , షూస్ మొదలగునవి నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకొని అందిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఇదే స్కూల్లో తల్లికి వందనం కార్యక్రమం కింద 97% తల్లుల ఖాతాల్లో నగదు విజయవంతంగా జమ చేయడం జరిగిందని, మిగిలిన 3% సమస్యలు ఆధార్, ఖాతా సంబంధిత లోపాల వలన తలెత్తాయని, వాటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు ఈ సొమ్ము తల్లిదండ్రులు విద్యార్థుల కొరకే ఖర్చు చేయాలని వేరే విధంగా వాడుకో రాదని తల్లిదండ్రులను కోరారు. ఈ పాఠశాలలో గత సంవత్సరం దాదాపు 920 మంది విద్యార్థులు ఉండగా కూటమి ప్రభుత్వం చర్యల వలన ఈ సంవత్సరం దాదాపు 1150 మందికి చేరిందని ఇంకా అడ్మిషన్స్ కావాలని కోరుతున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు గట్టి పోటీని ఇచ్చేలాగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. మా తండ్రి చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఈ పాఠశాలలో దాదాపు 22 గదులు, మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఆడిటోరియం నిర్మాణం చేయించారని తెలియజేశారు.ఈ సమావేశంలో పిల్లలు చేసిన నృత్య రూపకం అందర్నీ ఆకర్షించింది.ఈ సందర్భంగా మంత్రి టైక్వాండో పోటీలో మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం మరియు సమాజం పై బాధ్యత వహించడానికి గాను మొక్కలను పంపిణీ చేసి వారు ఇంటిదగ్గర మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను వారికి అప్పగించారు.

# రాఘవుడి సన్నిధిలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి



**మంత్రాలయం , జూలై 10, మనం న్యూస్:** గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం భారతీయ జనతా పార్టీ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గురువారం సాయంత్రం వచ్చారు. వీరికి మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి , మంత్రాలయం బీజేపీ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి లు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. వీరికి వెంట మఠం సహయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి , బీజేపీ నాయకులు కనిగిరి నీలకంఠ , ఉపేంద్ర , పంపాపతి, కృష్ణ తదితరులు ఉన్నారు.

# ట్రంప్ సన్బాత్ చేసేటప్పుడు

**టెహ్రాన్, జూలై 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు ఇకపై ఆయన ఫ్లోరిడా నివాసం కూడా సురక్షితం కాదని ఇరాన్ పేర్కొంది. ఈసందర్భంగా ఆయన అక్కడ సన్బాత్ చేసే సమయంలో లక్ష్యంగా చేసుకుంటామని ఆ దేశ సీనియర్ అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల ఇరాన్ అణుకేంద్రాలపై యూఎస్ పెద్దఎత్తున దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైన నేపథ్యంలో ఈ బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సలహాదారు జావద్ లారిజాని ఈ హెచ్చరికలు చేశారు. స్థానిక మీడియాలో ఆయన వ్యాఖ్యలు ప్రసారమయ్యాయి. ట్రంప్నకు ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగో రిసార్ట్ కూడా ఇకపై సురక్షితం కాదని లారిజాని పేర్కొన్నారు. అధ్యక్షుడు సన్బాత్ చేస్తున్న సమయంలో ఒక డ్రోన్ ఆయన్ను ఢీకొట్టవచ్చని హెచ్చరించారు. ఇది చాలా సులభమైన పని అని వ్యాఖ్యానించారు. 2020లో ఇరానియన్ టాప్ జనరల్ ఖాసిం సులేమానీ హత్యలో ట్రంప్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఆయన ఈ హెచ్చరికలు చేశారు.ట్రంప్నకు రివార్డు ఇవ్వాలని బ్లడ్ పాక్ట్ అనే ప్లాట్ఫామ్ క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఇలాంటి బెదిరింపులు రావడం గమనార్హం. బ్లడ్ పాక్ట్ లేదా అహ్దే ఖూన్ అని పిలిచే ఈ ప్లాట్ఫామ్ ఇరాన్ నాయకత్వానికి శత్రువులుగా భావిస్తున్న వారిపై, ఖమేనీని అమర్యాదగా సంబోధించడం లేదా బెదిరింపులకు పాల్పడే వారిపై ప్రతీకారం తీర్చుకునేందుకు అవసరమైన నిధులను సేకరిస్తుంది. జులై 8 నాటికి ఇది 27 మిలియన్ డాలర్లను సేకరించింది.ఇరాన్ అధికారి తాజాగా చేసిన హత్యాయత్నం బెదిరింపులపై ట్రంప్ స్పందించారు. లారిజాని వ్యాఖ్యలను ముప్పుగా భావిస్తున్నారా అని అడగ్గా.. 'అవును. ఈ వ్యాఖ్యలను ముప్పు అనే అనుకుంటున్నా. వాస్తవానికి అది నిజమో, కాదో తెలియదు. బహుశా కావొచ్చు కూడా' అని ట్రంప్ బదులిచ్చారు. ఈ సందర్భంగా మీరు చివరిసారిగా ఎప్పుడు సన్బాత్కు వెళ్లారు అని విలేకరి అడగ్గా.. ట్రంప్ నవ్వుతూ తనకు 7ఏళ్ల వయసులో అని, అది తనకు అంతగా ఇష్టం ఉండదని సమాధానమిచ్చారు. ఇరాన్తో అణుఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. టెహ్రాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతుండగా యూఎస్ ప్రత్యక్షంగా అందులోకి దిగి ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. దీంతో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఆ తర్వాత ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించారు. ఇరాన్ ఇప్పటికైనా చర్చలకు రావాలని యూఎస్ పిలుపునిచ్చింది. ఆ దేశం నుంచి కచ్చితమైన హామీ లభిస్తే తప్ప చర్చలకు ఒప్పుకోమని టెహ్రాన్ చెబుతోంది.

# అమానుషం.. పాఠశాలలో నెలసరి పరీక్షలా?

- **మహారాష్ట్రలోని థాణె జిల్లాలో ఘటన**

**థాణె, జూలై:** మహారాష్ట్రలోని థాణె జిల్లాలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. పాఠశాల బాత్రూంలోరక్తపు మరకలు కన్పించడంతో వాటికి కారణమైన వారిని తెలుసుకునేందుకు యాజమాన్యం దారుణంగా ప్రవర్తించింది. బాలికలందరినీ లైన్లో నిలబెట్టి.. వారి వ్యక్తిగత అవయవాలను టచ్ చేస్తూ పీరియడ్స్లో ఉన్నారో, లేదో చెక్ చేయించారు. మంగళవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..థాణెలోని ఓ ప్రైవేటు స్కూల్లో టాయిలెట్ను శుభ్రం చేస్తుండగా.. నెలసరి రక్తపు మరకలు కన్పించాయి. దీంతో అక్కడ పనిచేసే సిబ్బంది వాటిని ఫొటోలు తీసి స్కూల్ ప్రిన్సిపల్కు పంపించారు. ఆగ్రహం వ్యక్తం చేసిన ఆ ప్రిన్సిపల్.. పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలందరినీ కన్వెన్షన్ హాల్కు పిలిపించారు. వారికి ఆ ఫొటోలు చూపించి.. పీరియడ్స్లో ఉన్నవారు, లేనివారు రెండు గ్రూప్లుగా విడిపోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ చెప్పినట్లుగానే నెలసరిలో ఉన్నవారంతా ఒకవైపు, లేనివారంతా మరోవైపు నిలబడ్డారు. అప్పటికీ నమ్మని ఆ ప్రిన్సిపల్.. మహిళా అటెండెంట్ను పిలిపించి పీరియడ్స్లో లేమని చెప్పిన విద్యార్థులను చెక్ చేయించారు. వారందరినీ బాత్రూంలోకి తీసుకెళ్లి బాలికల వ్యక్తిగత అవయవాలను చెక్ చేసి నెలసరిలో ఉన్నారో, లేరో నిర్ధరించారు.

ఇంటికెళ్లిన తర్వాత ఆ బాలికలు విషయాన్ని తమ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. స్కూల్ ముందు నిరసన చేపట్టారు. బుధవారం దీనిపై ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రిన్సిపల్, ప్యూన్, నలుగురు టీచర్లు, ఇద్దరు ట్రస్టీలు.. మొత్తం 8 మందిపై కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్, ప్యూన్ను అరెస్టు చేయగా, మిగతా వారిని విచారిస్తున్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## తిరుమలలో వైభవంగా గురు పౌర్ణమి గరుడసేవ



**తిరుమల,జూలై 10,మనం న్యూస్ :** వ్యాస పౌర్ణమి లేదా గురు పౌర్ణమిని పురస్కరించుకుని తిరుమలలో గురువారం రాత్రి గరుడ వాహనసేవ వైభవంగా జరిగింది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ వాహన సేవలో టీటీడీ ఆలయాల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, అదనపు కార్యనిర్వహణాధికారి సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం

### నిర్దేశిత సమయంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
### టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి ఆదేశం

తిరుమల,జూలై 10,మనం న్యూస్ః తిరుమలలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి నిర్దేశిత సమయంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సి.హెచ్.వెంకయ్య చౌదరి విభాగాధిపతులను ఆదేశించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలపై తిరుమలలోని అన్నమయ్య భవన్ లో గురువారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే



ఏర్పాట్లపై విభాగాల వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సమావేశంలోని ముఖ్యాంశాలు 16-09-2025 కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 23-09-2025 శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 24-09-2025 ధ్వజారోహణం, 28-09-2025 గరుడ వాహనం, 01-10-2025 రథోత్సవం, 02-10-2025 చక్రస్నానం, ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేశారు. విజిలెన్స్, పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, రోడ్ మ్యాప్ లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు దర్శన క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల అవసరాలకనుగుణంగా ఇంజనీరింగ్ పనులు చేపట్టాలని ఆదేశం. గ్యాలరీల్లో భక్తులకు సమస్యలు తలెత్తకుండా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవాలని ఆదేశం. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశం. శ్రీవారి సేవకులుగా యువతీ, యువకులను ఆహ్వానించి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశం. 27-09-2025 రాత్రి 9 నుండి 29-09-2025 ఉదయం 6 గంటల వరకు తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలకు అనుమతి నిరాకరణ. భక్తుల రద్దీకి తగినవిధంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని ఆదేశం. ఈ కార్యక్రమంలో టీటీడీ లోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ప్లాంట్లను పరిశీలించిన కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం

### చెత్త నిర్వహణ విధానంపై అభినందనలు

**తిరుపతి,జూలై 10, మనం న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త నిర్వహణ ప్లాంట్లను కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం గురువారం ఉదయం పరిశీలించారు. గురువారం ఉదయం కేంద్ర కార్యదర్శి తో పాటు సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం) ఇషా కాలియా, సాంకేతిక సలహాదారుడు రోహిత్ కక్కర్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య లు నగరపాలక సంస్థ అధికారులతో కలసి తూకివాకం , రామాపురం చెత్త నిర్వహణ ప్లాంట్లను పరిశీలించారు. తిరుపతి నుండి తూకివాకం వరకు మురుగునీరు సరఫరా అయ్యే భూగర్భ డ్రైనేజీ



పైప్ లైన్ రేణిగుంట మార్గంలో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం తూకివాకం వద్ద గల మురుగునీటి శుద్ధి కేంద్రం, తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను పరిశీలించారు. మురుగునీరు శుద్ధి చేసి ప్రైవేట్ ఫ్యాక్టరీ లకు, పంటలకు సరఫరా చేస్తున్నామని కమిషనర్ వివరించారు. అలాగే తడి చెత్త తో ఎరువు, గ్యాస్ తయారు చేయడం, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ను వివరించారు. అనంతరం రామాపురం వద్ద గల బయో మైనింగ్ ప్లాంట్ ను పరిశీలించారు. ఇక్కడ చెత్త నిర్వహణ చేయగా వచ్చిన ఎరువును పొలాలకు, ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నివారణ పట్ల కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసి, అభినందించారు. కేంద్ర బృందం వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి , మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు మధు, రమణ, తదితరులు ఉన్నారు.

## పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

- ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచితంగా నెలకు 5000 రూపాయలు ఖర్చు చేస్తున్నది
- డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి
- విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి
- విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం బదులు మైదానంలో ఆటలాడుకోవాలి
- జిల్లా ఎస్పీ



**చిత్తూరు, జూలై 10 (మనం న్యూస్) :** పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , మరియు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని రొంపిచర్ల మండలంలోని మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల నందు మెగా పేరెంట్స్ అండ్ టీచర్ సమావేశం 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ ప్రతినిధి చల్లా రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రదీప్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మోడల్ స్కూల్లో సుమారు 500 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.

విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనుకుంటే తరచూ పాఠశాలలకు వెళుతూ ఉండాలని, ఉపాధ్యాయులతో వారి పిల్లల చదువుతున్న తీరును అడిగి తెలుసుకుంటూ ఉండాలన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమని భావించి దీనిని సార్థకం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా టీచర్ మీటింగ్ ను రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల మరియు ఇంటర్మీడియట్ కళాశాలలో ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం తమ బాధ్యతగా భావించాలన్నారు. తల్లిదండ్రులు ఆర్థికంగా వెనుకబడిన కూడా వారి పిల్లల ప్రయోజకులు అయితే వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. పిల్లలప్రతికదలికపైతల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. సోషల్ మీడియా, మొబైల్ వాడకంపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థులలో పోట్టితత్వం ఎక్కువగా ఉందని, ఈపోటీలోనెగ్గాలంటేవిద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన పట్టుదల, కృషి ఉండాలన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కూడా కార్పొరేట్ తరహాలో విద్య అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా బడ్జెట్లో ఎక్కువ మొత్తంలో విద్యా వ్యవస్థ కోసం ఖర్చు చేస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు బాగా చదువుకోవాలని ఆరోగ్యంగా సత్ప్రవర్తనతో ఉండాలని కోరుకుంటారన్నారు. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు అవసరం లేకపోయినా మొబైల్ ఫోన్లు, మోటార్ బైక్ లు కొనిస్తున్నారన్నారు. పిల్లలు విద్యార్థి దశలో సోషల్ మీడియాకు మొబైల్ కు బానిసలు కావడం వలన ఆటలకుదూరమవుతున్నారన్నారు. దీని కారణంగా శారీరక, మానసిక ఉల్లాసం కోల్పోతున్నారన్నారు. పిల్లల చేతికి మొబైల్ ఫోన్లు ఇవ్వడానికి బదులుగా వారిని మైదానంలో ఆటలాడనిస్తే శారీరకంగా దృఢంగా అవుతారన్నారు. దీంతోపాటు విద్యార్థులకు కల్తీ లేని పౌష్టికాహారంఅందించాలన్నారు. పిల్లలతో తల్లిదండ్రులు కాసేపు ప్రేమగా మాట్లాడితే వారి కష్టాలు ఇబ్బందులను తెలుసుకోవచ్చు అన్నారు. తల్లిదండ్రులు వారి ఆశయాలను విద్యార్థులపై రుద్దవద్దని వారికి నచ్చినట్లుగా చదువుకోనివ్వాలని తెలిపారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు అనుక్షణం ఒక కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటారు, ఈ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా

రిషిత, భరత్ కుమార్ నాయుడు, వీణా వాణిలకు షైనింగ్ స్టార్ అవార్డులు సాదియా, రీద, గీతి శ్రీ లకు ఎన్ ఎం ఎం ఎస్ అవార్డులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ఇష్ట గోష్టి కార్యక్రమంలో పాల్గొన్నారు, సివిల్ సర్వీసెస్ విషయాలను గురించి విద్యార్థులు ప్రశ్నించగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరు యు పి పి ఎస్ పరీక్షలు అర్హులు పరీక్షల్లో ప్రిలిమినరి, మెయిన్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు తొమ్మిదో తరగతి నుండి వివిధ దినపత్రికలపై పట్టు ఉండాలని. ప్రతిరోజు అనేక అంశాలపై సుమారు నాలుగు గంటల పాటు చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం పాఠశాల నందు వివిధ భవన్ నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమర్నాథ్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులతోనే.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు



- సర్కారీ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలి
- కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పనిచేయాలి
- అధ్యాపకులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్
- మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి హాజరైన ఎంపీ ఎమ్మెల్యేలు

**బంగారు పాళెం,చిత్తూరు, జూలై 10,మనం న్యూస్ :** ప్రభుత్వ బడులతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సర్కారీ పాఠశాలలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో విద్యార్థుల సంఖ్యను పెంచి.., గవర్నమెంట్ స్కూల్స్ కి పూర్వ వైభవం తీసుకురావలసిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని వారు సూచించారు. అప్పుడే కూటమి ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చిన వారవుతారని చెప్పారు.

గురువారం పూతలపట్టు నియోజకవర్గం.., బంగారు పాళెం మండలం, కీరమంద.., బంగారు పాళెం గ్రామాల్లోని జెడ్.పి.యచ్.హై స్కూళ్ళలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అంతకు ముందు ప్రభుత్వ పాఠశాలలకు విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, సీనియర్ టీడీపీ నేతలు జయ ప్రకాష్, టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్.., జెడ్.పి.యచ్.హై స్కూళ్లకు చెందిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు.

ముందుగా పాఠశాలల ప్రాంగణంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, సరస్వతి దేవికి పూజాధి కార్యక్రమాలను నిర్వహించి, మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి పట్టుకొమ్మలు ప్రభుత్వ బడులేనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. అయితే ఆధునిక పోకూడలతో సర్కారీ బడుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో.., వాటి పరిరక్షణకు కావలసిన చర్యలను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిందని తెలియజేశారు. అధ్యాపకులు కూడా తల్లిదండ్రుల సమన్వయంతో ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. తామంతా గవర్నమెంట్ పాఠశాలలలోనే విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నామని గుర్తుచేసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు.., ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడంలో తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు.

## సమర్ధ సద్గురు సాయి బాబా మందిరంలో ఘణంగా గురుపౌర్ణమి

### పూజా కార్యక్రమంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష
### వృద్ధాశ్రయానికి బట్టలు పాఠశాలలకు బుక్స్ పంపిణీ

**తిరుపతి, జూలై 10,మనం న్యూస్ :** తిరుపతి కొర్లగుంట లోని సమర్థ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గరు పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం నుంచి ధర్మకర్త జవ్వాజి శాంబశివయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష హాజరై శిరిడి సాయిబాబా పూజా కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శ్రీ పద్మావతి వృద్ధాశ్రయానికి ,గుడి నిర్వహకులు మహిళలకు శారీ,బ్లౌజులు, పురుషులకు పంచ టవల్స్, అదేవిధంగా ఏర్పేడు లోనియస్ ఓ యస్ పాఠశాలకు,రామచంద్రపురం మండలం బొప్పరాసిపల్లెలోని పాఠశాలకు,చంద్రగిరి మండలం పనపాకం లోని పాఠశాలకు బుక్స్ పలకలు,బలపం లను మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గుడి ధర్మకర్త జవ్వాది సాంబశివయ్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని అందులో భాగంగా వృద్ధాశ్రయానికి బట్టలు బియ్యం పంపిణీ చేయడంతో పాటు ప్రతి సంవత్సరం ఒక్కొక్క ఏరియాలోని కొన్ని పాఠశాలలకు బుక్స్ పలక బల్పములను,



వితరణగా అందజేస్తున్నారని అమె అన్నారు.దైవ కార్యక్రమం తో పాటు సేవా కార్యక్రమాలను అలవర్చుకున్న జవ్వాది సాంబశివయ్యకు ధన్యవాదాలు అన్నారు.ఇలాగే చేయాలన్నారు సేవా కార్యక్రమాలు చేయాలని అమె అన్నారు. అదేవిధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా గుడి వద్ద నిర్వహించడం సంతోషదాయకమన్నారు.సాంబ శివయ్య సాయిబాబా భక్తుడైనందున తన సొంత స్థలంలో సొంతంగా సాయిబాబా గుడి నిర్మించి తద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టిస్తున్నాడని మేయర్ శిరీష అన్నారు.అంతకు ముందు ఉదయం సాయిబాబా మందిరంలో పూజ కార్యక్రమంలో రాష్ట్రయాదవ కార్పొరేషన్, చైర్మన్ గొల్ల నరసింహయాదవ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జవ్వాజి గంగాధరం, పానేటి చెంగల్రాయులు, జవ్వాజి సురేష్, లోకనాథం, మధు, శైలజ, నీరజ, పద్మజ, శ్రవంతి,దీప,తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా అటవీ ప్రాంతంలో 22ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- నలుగురు స్మగ్లర్లు అరెస్టు
- మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్

**తిరుపతి క్రైమ్,జూలై 10,మనం న్యూస్ :** అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్ అటవీప్రాంతంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 22 ఎర్రచందనం దుంగలు, మూడు మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ ఎం. మురళీధరరెడ్డి టీమ్ బుధవారం రాత్రి నుంచి




సానిపాయ పరిధిలోని వీరబల్లి మీదుగా గడికోట వైపు కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున నాయనూరు ప్రాంతం చేరుకోగా అక్కడ మూడు మోటారు సైకిళ్ల కనిపించాయి.

సమీపంలో కొందరు వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని చుట్టు ముట్టే క్రమంలో వారు పారిపోదానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి నలుగురిని పట్టుకున్నారు. అక్కడ పరిశీలించగా 22ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు.

వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దారాన్ని తెంపినప్పుడు

క్షమించడం తెలియనివారి ప్రాంగణంలో
నన్ను నేను నాటుకోవాలనుకోవడం,
పూలపందిరిని వేయాలనుకోవడం,
రక్తం ఇంకిన పాదాలపై
అక్షరాలను విత్తడం వృథా ప్రయాసే.

వణుకుతున్న చేతులకు
గంధపు లేపనాన్ని అద్దాలనుకుంటే-
నిర్దయగా తిరస్కరణ యుద్ధం ప్రకటిస్తావు.
నాలుగు భుజాలను
పోగుచేసుకోకపోవడం,
మొక్కలకు ఆశీస్సులు
అందించకపోవడం,
ఆయువులేని మాటలను
నిర్మించుకోవడం
సుదీర్ఘ బలహీనత

నదులతో పుష్కరంగా ప్రవహించి,
నెర్రలు తెరిచిన భూమి దాహం తీర్చాలి.
పాలిపోయిన ఆకాశానికి చీకటిని పులిమి,
చుక్కల సముద్రాన్ని సమకూర్చాలి.
తెగిపోయిన దారానికి ప్రాణాన్ని ఊదాలి
రాతి గోడలను కూల్చి-
పగటి దొరను ఆహ్వానించాలి
నీలో అవన్నీ అదృశ్యాలే

తిరస్కరించడం
ఘనకార్యం ఎలా అవుతుంది?
అసహజ బుద్ధికి, దుర్మార్గమైన అహంకారానికి
వయసుతో నిమ్మితం లేదు.

ఇంతకీఈ పండుగ పూట
తెగిపోయి వేలాడుతోంది-
చంద్రుడి శరీర భాగమా!
లేదా నా గుండె ముక్కా?
తడిలేని పాదాలను తాకలేను.

**- జాని తక్కెడశిల**
7259511956

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు**
**manamlekhalu@gmail.com**
**మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**

# తెలంగాణలో కూటమి.. ఫలితాలు ఎలా?



తెలంగాణలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇప్పుడు ఈ ఉప ఎన్నికపై రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఫుల్ ఫోకస్ చేశాయి. త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దాదాపుగా అన్ని పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ ఉప ఎన్నికనే వేదికగా చేసుకుని ఏపీలోని పార్టీలు ఎన్డీఏ కూటమి ద్వారా తెలంగాణలోకి రీఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నట్టు వార్త కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎలాంటి ఫలితాలు అందించనుంది? తెలంగాణలో కూటమి ఎంట్రీతో బిఆర్ఎస్, కాంగ్రెస్ లలో ఏ పార్టీకి లాభం? ఏ పార్టీకి నష్టం? అలాగే తెలంగాణలో కూటమి జతకట్టడం ద్వారా కూటమిలోని పార్టీలలో ఏ పార్టీకి లాభం? ఏ పార్టీకి నష్టం? అనే ప్రశ్నలు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రముఖంగా వినిపిస్తోంది.

### మాగంటిది తిరుగులేని ప్రస్థానం

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్ గూడ, వెంగళరావునగర్, రహమత్ నగర్, షేక్పేట్ ప్రాంతాలు ఉన్నాయి. మొత్తం 2,90,877 ఓటర్స్ ఉన్నారు. కాగా గత మూడు దఫాలుగా మాగంటి గోపీనాథ్ ఈ నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నాయకుడిగా నిలిచారు. 2014లో టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి ఎంఐఎం అభ్యర్థి నవీన్ యాదవ్ పై 50వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచారు. పిజెఆర్ కుమారుడు కాంగ్రెస్ నుంచి మూడో స్థానానికే పరిమితం అయ్యారు. తరువాత టిఆర్ఎస్ లో చేరిన మాగంటి 2018లో 68 వేల ఓట్లపై చిలుకు మెజారిటీతో గెలిచారు. మళ్లీ 2023లో పిజెఆర్ తనయుడు కాంగ్రెస్ నుంచి విష్ణువర్ధన్ రెడ్డిపై 80 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో మాగంటి గోపీనాథ్ గెలిచారు. దీంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో మాగంటి ప్రస్థానం తిరుగు లేనిదిగా అవతరించింది. ఈ స్థానంలో 2009 సంవత్సరంలో పీజెఆర్ తనయుడు పి విష్ణువర్ధన్ రెడ్డి ఒకసారి విజయం సాధించారు. ఇదీ క్లుప్తంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం చరిత్ర.

### కూటమిలో ఏ పార్టీకి లాభం? ఏ పార్టీకి నష్టం?

2023కి ముందు ఏపీలో బిజెపికి ఓటు బ్యాంకు, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల విషయంలో ఒక కొత్త పార్టీకి ఉన్నంత బలం కూడా లేకపోయేది. ఏపీలో బలమైన ఓటు బ్యాంకు ఉన్నటువంటి టిడిపితో జట్టు కట్టడమే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా మంచి ఇమేజ్ ఉన్న పవన్ కళ్యాణ్ జనసేన పార్టీతో సైతం పొత్తు కుదుర్చుకొని ఎన్డీఏ కూటమి పేరుతో 2023 బరిలోకి బిజెపి దిగడం.. బిజెపికి అద్భుతంగా కలిసి వచ్చిన అంశం. అంతకు




ముందు చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు, సీట్లు లేని బిజెపి.. టిడిపి, జనసేన పొత్తు తో కూటమి ద్వారా ఏకంగా ప్రభుత్వంలో భాగస్వామ్యం కాగలిగింది. ఇది బిజెపి వేసిన అత్యంత అద్భుతమైన రాజకీయ ఎత్తుగడగా భావించవచ్చు. అయితే ఏపీలో ఉన్నటువంటి పరిస్థితులు బిజెపికి తెలంగాణలో ఉన్నాయా? తెలంగాణలో టిడిపి, జనసేనతో పొత్తు బిజెపికి అవసరం ఉందా? అంటే కచ్చితంగా లేదనే చెప్పవచ్చు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో బిజెపి అత్యద్భుతంగా పుంజుకుంది. అంతకు ముందు చెప్పుకోదగ్గ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు లేని బీజేపీ.. తెలంగాణలో 2023 నాటికి ఎమ్మెల్యే స్థానాలను గణనీయంగా పెంచుకోగలిగింది. తాజా జరిగిన ఎంపీ ఎన్నికల్లో సైతం వ్యూహాత్మకంగా బిఆర్ఎస్‌తో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నట్టు వాదనలు వినిపించాయి. దాని ఫలితంగానే తెలంగాణలో బలమైన కాంగ్రెస్ పార్టీకి సమానంగా 8 ఎంపీ స్థానాలను బిజెపి గెలుచుకుంది.

ప్రస్తుతం బిజెపికి తెలంగాణలో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకుతోపాటు చెప్పుకోదగ్గ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు సైతం ఉన్నాయి. ఏపీలో మాదిరి తెలంగాణలో బిజెపికి కూటమి గా జత కట్టాల్సిన అవసరం లేదనే చెప్పవచ్చు. అయితే ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా బిజెపి ఏపీలోని కూటమి పార్టీలైన టిడిపి జనసేనతో బరిలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అలాంటి పరిస్థితిలే నిజరూపం దాలిస్తే.. తెలంగాణలో ఈ పరిణామాలకు బిజెపి మూల్యం చెల్లించుకోక తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పుడైతే ఆంధ్ర పార్టీలు తెలంగాణ లో ఎంట్రీ ఇస్తాయో అప్పుడే కెసిఆర్ వాటిని బూచిగా చూపించి రాజకీయంగా లబ్ధి పొందుతూ విజయం సాధిస్తూ వచ్చిన చరిత్ర గతంలో నిదర్శనంగా కనిపిస్తూ వచ్చింది. ఆంధ్ర పార్టీలుగా పేరుబడ్డ టిడిపి, జనసేన పార్టీలతో బిజెపి జతకట్టడం ద్వారా.. ఎలాంటి పొత్తు లేకుండా సింగిల్ గా బిజెపికి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ స్థానాలను, చెప్పుకోదగ్గ ఎమ్మెల్యే స్థానాలను కట్టబెట్టినా.. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన నిధులతో పోల్చుకుంటే తెలంగాణకు 10% నిధులు కూడా వెచ్చించలేదని.. అయినప్పటికీ ఆంధ్ర పార్టీలను తెలంగాణలోకి రీఎంట్రీ ఇచ్చే విధంగా బిజెపి చేస్తోందని తెలంగాణ ద్రోహి పార్టీగా బీజేపీని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివర్ణించే అవకాశాలు ఉన్నాయి. అలాగే తనకు రాజకీయ గురువు అయిన చంద్రబాబుకు తెలంగాణలో రీఎంట్రీ ఇవ్వడానికి వారధిగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అటు కాంగ్రెస్ పై సైతం బిఆర్ఎస్ విమర్శలు గుప్పించి ఇరుకునపెట్టే అవకాశాలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా కూటమి పేరుతో ఆంధ్ర పార్టీల రీఎంట్రీతో అల్టిమేట్ గా లబ్ధి పొందేది గులాబీ పార్టీ మాత్రమే అనేది ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని అర్థమవుతుంది.

ఇక టిడిపి జనసేనతో జతకట్టి తెలంగాణలో అడుగుపెట్టడం ద్వారా బిజెపి తీవ్రంగా నష్టపోతుందని భావిం చవచ్చు. అయితే కూటమితో తెలంగాణలో రీఎంట్రీ ద్వారా టిడిపి జనసేనకు వారి వారి పార్టీల పరిస్థితి ప్రస్తుతం తెలంగాణ లో ఏ విధంగా ఉందో.. తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ గతం కంటే మెరుగైన ఓటు శాతం నమోదు అయితే.. టిడిపి, జనసేన మునుముందు తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించేందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. మొత్తం మీద తెలంగాణలో కూటమితో జతకట్టడం ద్వారా కూటమి లోని బిజెపి నష్టపోతే.. రాష్ట్ర విభజన తర్వాత అసలు ఖాతానే తెరవని టిడిపి జనసేనకు మాత్రం.. నష్టం అనేది లేకుండా ఉంటుందని భావించవచ్చు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేదికగా టిడిపి, జనసేనకు నమోదయ్యే ఓట్ల శాతంపై ఆ పార్టీలు తెలంగాణలో భవిష్యత్తు ప్రణాళికలు వేసుకోవడానికి అవకాశంగా మారుతుంది.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో ముందడుగు వేయాలా? వద్దా? అనే నిర్ణయాన్ని తీసుకోవడానికి టిడిపి, జనసేనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలు డిసైడ్ చేస్తాయని చెప్పవచ్చు.

### టిడిపి, జనసేన రీఎంట్రీతో లాభపడేది ఎవరు?

తెలంగాణలో టిడిపి, జనసేన పార్టీలను ఇక్కడి స్థానిక ప్రజలు ఆంధ్ర ప్రాంత పార్టీలుగానే చూస్తున్నారు అనడంలో అభ్యంతరం ఏమీ లేదు. గత 2009 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కాంగ్రెస్, ఇతర పార్టీలతో కలిపి మహాకూటమిగా ఏర్పడి.. తెలంగాణ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ పరిణామం గులాబీ బాస్ కెసిఆర్‌కు అనుకూలంగా మారింది. ఆంధ్రా నాయకుడైన చంద్రబాబు మరోసారి తెలంగాణ వనరులపై దృష్టి సారించారని.. చంద్రబాబు నేతృత్వంలో ఉన్న మహా కూటమిని గెలిపిస్తే రాష్ట్ర ప్రయోజనాలు మరోసారి దెబ్బతింటాయని.. కెసిఆర్ చేసిన ప్రసంగాలు తెలంగాణ ప్రజలలో బలంగా నాటుకున్నాయి. తెలంగాణ అస్తిత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా బిఆర్ఎస్ ను తెలంగాణ ప్రజల్లో బలంగా నాటుకునేలా కేసీఆర్ పునాదులు వేశారు. బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలు తమ సొంత పార్టీగా భావించే విధంగా కేసీఆర్ రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. తెలంగాణ అస్తిత్వం ముందు గులాబీ నేతల అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, స్కాముల ఆరోపణలు ఏవి నిలబడలేని పరిస్థితి తెలంగాణలో నెలకొని ఉంది. సరిగ్గా ఇదే అంశాన్ని కెసిఆర్ ఎప్పటికప్పుడు ఫోకస్ చేస్తూ రాజకీయంగా అద్భుతమైన ఫలితాలను సంపాదిస్తూ ముందుకు సాగుతున్నారు. గత 2019 ఎన్నికల్లో ఇదే అంశం ముందుకు తీసుకొచ్చి చంద్రబాబు నేతృత్వంలోని మహాకూటమి ఏర్పాటును తనకు అనుకూలంగా మార్చుకొని రెండోసారి అధికార పీఠాన్ని అధిష్టించారు కేసీఆర్. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేదికగా బిజెపి, టిడిపి, జనసేన జట్టుకట్టి కూటమిగా బరిలోకి దిగితే.. అది ముమ్మాటికి బిఆర్ఎస్ కే అనుకూలంగా మారుతుందని చెప్పవచ్చు. అలాగే చంద్రబాబును తెలంగాణలో రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన శిష్యుడుగా ముద్రపడిన రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని ఇటు కాంగ్రెస్ కు సైతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో లబ్ధి చేకూరాకుండా చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘనవిజయం సాధించే అవకాశాలను కొట్టి పారేయలేనివి భావించవచ్చు. మొత్తం మీద జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణలోని పార్టీలకే కాకుండా తెలంగాణలో రీఎంట్రీ ఇచ్చే పార్టీలకు కూడా ప్రస్తుతం కీలకంగా మారింది. ఈ ఫలితాల ద్వారా తెలంగాణలో ఆంధ్ర ప్రాంత పార్టీల ఓటు బ్యాంకు ఎంత? ఆ పార్టీలతో జతకట్టడం ద్వారా బిజెపికి ఎలాంటి ఫలితాలు రాబోతున్నాయి? తెలంగాణ అస్తిత్వవాదం మరోసారి బిఆర్ఎస్‌ను గెలిపిస్తుందా? కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉండ బోతోంది? అనే అన్ని ప్రశ్నలకు సమాధానంగా నిలవబోతోందనేది సుస్పష్టం.

**- శ్రీనివాస్ గుండోజు**
9985188429

# ఉద్యోగ అనుబంధ ప్రోత్సాహక పథకం



భారతదేశ ఆర్థిక ప్రయాణం వేగంగా విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యత పెరుగుతున్నది, ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్నవీ నిశ్చయమే. కానీ ఈ అభివృద్ధి కథనాన్ని నిలబెట్టే ఒక ప్రధాన ప్రశ్న ఇంకా ఎదురుగానే ఉంది. దేశంలో ఉద్యోగాలు ఎక్కడ? మరియు అవి ఎంత స్థిరమైనవి? కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన ఉద్యోగ అనుబంధ ప్రోత్సాహక పథకం ఈ ప్రశ్నకు సమాధానంగా కొత్త మార్గాన్ని సూచిస్తుంది. జూలై 1, 2025న కేంద్ర కేబినెట్ ఆమోదించిన ఈ పథకం, ఆగస్టు 1, 2025 నుంచి ప్రారంభమవుతుంది.

ఈ పథకం ప్రధానంగా రెండు సంవత్సరాల్లోగా 3.5 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మొత్తం ఖర్చు రూ. 99,446 కోట్లు. గతంలో ఉన్న ఉపాధి పథకాల వలె కేవలం జీతాల సహాయానికి మాత్రమే కాకుండా, దీని గమ్యం దీర్ఘకాలిక ఉపాధిని కల్పించడం, ఉద్యోగాల అధికారీకరణను ప్రోత్సహించడం, ఉద్యోగులతో పాటు సంస్థలకూ ప్రత్యక్ష ప్రయోజనాలు కల్పించడం. ఉద్యోగాల కల్పన మాత్రమే కాదు, ఈపీఎఫ్ఓ సంస్థలతో అనుసంధానించడంవల్ల ఈ ఉద్యోగాలకు సామాజిక భద్రతా పదును కూడా ఏర్పడుతుంది.

ఈ పథకం రెండు భాగాలుగా నిర్మితమైంది. మొదటిది భాగం ఎ - మొట్టమొదటి ఉద్యోగాన్ని సంపాదించే యువతకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తుంది. నెలకు ఒక లక్ష రూపాయల లోపు జీతం పొందే వారు అర్హులు. ఆరు నెలల నిరంతర సేవ చేసిన తర్వాత ఒక నెల ఈపీఎఫ్ జీతానికి సమానంగా (గరిష్ఠంగా రూ. 15,000) ప్రోత్సాహకంగా డబ్బు వారి ఖాతాలోకి వస్తుంది. ఏడాది పూర్తి చేసాక మరో విడత డబ్బు అందుతుంది. అయితే అది ఆర్థిక విజ్ఞాన శిక్షణ పూర్తి చేసిన తరువాత మాత్రమే. ప్రోత్సాహకం నేరుగా వ్యక్తుల పాన్ ఆధారిత ఖాతాలోకి డీబీటీ ద్వారా జమ అవుతుంది. ఈ విధంగా, పొదుపు అలవాటు, ఆర్థిక




స్థిరత్వం రెండింటినీ పెంపొందించే యత్నం ఇది.

భాగం బి ద్వారా సంస్థలకు ప్రోత్సాహక భత్యం అందుతుంది. 50 మందికి లోపు సిబ్బంది ఉన్న సంస్థలు కనీసం ఇద్దరిని, 50 మందికి మించిన సంస్థలు కనీసం ఐదుగురిని కొత్తగా నియమించాలి. ఈ నియామకాలు స్థిరంగా కనీసం ఆరు నెలలపాటు కొనసాగాలి. వారి జీత స్థాయిని బట్టి నెలకు సంస్థలు ఈ క్రింద పేర్కొన్న విధంగా ప్రోత్సాహాన్ని పొందగలవు జీతం రూ. 10,000 లోపు అయితే రూ. 1,000; జీతం రూ. 10,000 నుంచి 20,000 మధ్య అయితే రూ. 2,000; జీతం రూ. 20,000 నుంచి 1 లక్ష రూపాయల వరకు అయితే రూ. 3,000. ఈ సహాయం సాధారణంగా రెండు సంవత్సరాలపాటు అందుతుంది. కానీ తయారీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యంతో ఇది మూడవ, నాలుగవ సంవత్సరాల వరకు పొడిగించబడుతుంది.

తయారీ రంగానికి ఈ ప్రత్యేక దృష్టి అనేది ఊహాజనిత నిర్ణయం కాదు. ఇది భారతదేశ ఆర్థిక స్వావలంబనకు కీలకంగా భావించే రంగం. దీని ద్వారా స్థిర ఉద్యోగాలు, నైపుణ్యాల పెరుగుదల, ఉత్పాదకత మెరుగవుతాయి. అందుకే నాలుగు సంవత్సరాల ప్రోత్సాహం ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు సరైన విధానం. ఈ పథకం ద్వారా తయారీ రంగం ద్వారా సుమారు 2.6 కోట్ల ఉద్యోగాలు, అలాగే 1.92 కోట్ల మొట్టమొదటి ఉద్యోగులకూ ప్రత్యక్ష ప్రయోజనం అందే అవకాశం ఉంది. మొత్తం 3.5 కోట్ల ఉద్యోగాల లక్ష్యం అందుబాటులో ఉందనిపించడంలో ఆశాభావం ఉంది.

ఇప్పటి వరకు అమలైన పథకాలతో పోలిస్తే, ఈ పథకం వేరుగా ఉంటుంది. ఉదాహరణకు, కరోనా సమయంలో అమలులో ఉన్న 'ఆత్మనిర్భర్ భారత్ రోజ్గార్ యోజన' తాత్కాలిక సహాయం మా త్రమే. ఈ పథకం మాత్రం సంక్షేమాన్ని దాటి దీర్ఘకాలిక భద్రతను లక్ష్యంగా పెట్టుకున్నది. ఆర్థిక విజ్ఞానం, డీబీటీ ఆధారిత పారదర్శక వ్యవస్థ, తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలు దీన్ని కొత్త తరహాలో నిలబెడుతున్నాయి.

అయితే, ఈ పథకాన్ని విజయవంతం చేయాలంటే అమలు కీలకం. సంస్థలు నిజంగా కొత్త ఉద్యోగులను నియమించగలవా? ఉద్యోగులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుంటారా? కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో పర్యవేక్షణ, గణాంకాల సేకరణ, మూల్యాంకన విధానాలు సమర్థవంతంగా అమలవుతాయా? ముఖ్యంగా చిన్న పట్టణాల్లో తక్కువ సాంకేతిక వనరులు ఉన్న చోట్లనైనా డీబీటీ ఆలస్యాలు లేకుండా అమలు చేయగలవా అన్నదే అసలైన పరీక్ష.

ప్రభుత్వం ఒక శక్తివంతమైన ఐటీ మౌలిక వ్యవస్థను, జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమాలను, సేవా మద్దతు కేంద్రాలను, పబ్లిక్ డాష్‌బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక విజ్ఞాన శిక్షణను అందుబాటులో ఉండే భాషలలో అందించకపోతే అది అవరోధంగా మారే ప్రమాదమూ ఉంది. పథకం భారత యువత ముఖ్యంగా కొత్తగా ఉద్యోగం ప్రారంభించే వారికి ఒక నూతన మార్గాన్ని తెరుస్తోంది. ఉపాధి అనేది కేవలం జీవనాధారం కాదు. అది గౌరవానికీ భద్రతకూ మార్గం.

సంక్షేమం గణాంకాల్లో మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో పరిమళించాలన్న లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ ప్రయోగం విజయవంతమైతే, భారతదేశంలో ఉద్యోగాల రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని తెరిచే అవకాశం ఉంది. ఈ విధంగా చూడగా, ఇది కేవలం ప్రణాళిక కాదని, గమనించదగిన మార్పులకు బాట చూపే చర్యగా భావించాలి.

**- జనక మోహన రావు దుంగ**
8247045230

# ...జనాభా కూడా వరమే!



జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. భారతదేశంలోని రాష్ట్రాల పరిస్థితులు కూడా అలాగే ఉన్నాయి. ఉత్తర భారతానికి చెందిన యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యతనిస్తుండగా.. దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ప్రణాళికలు రచిస్తున్నాయి. సరైన సమయం లో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనా భాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువ అని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. 143 కోట్ల జనాభాతో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, 142 కోట్లతో చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. జనసాంద్రత పరంగా సింగపూర్ ప్రపంచం లోనే మూడో స్థానంలో ఉన్నది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు మాత్రమే కాగా, చదరపు కిలోమీటర్ కు 8,595 మంది నివసిస్తున్నారు. అయితే అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తున్నది. 1960-70లలో 'స్టాప్ ఎట్ టూ' కార్యక్రమం ద్వారా జనన రేటును తగ్గించిన ఈ దేశం.. 1980ల నుండి ప్రో-నాటలిస్ట్ విధానాలతో ద్వారా జనన రేటును సమతుల్యం చేసింది.



జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్‌లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. 142 కోట్లతో జనాభా జనసాంద్రత పరంగా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్ కు 153 మంది నివసిస్తున్నారు. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది.

భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి.

దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించగా, ఇప్పుడు ఇక్కడ సమస్యలు ఎదురవుతున్నాయి. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి.

ఎక్స్ పోర్ట్-ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ-నగర అసమానతలను తగ్గించవచ్చు. సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి సమృద్ధికి మార్గాలను వెతికితే.. కొన్ని దశాబ్దాల్లోనే ఇండియా నంబర్ వన్ ఆర్థిక శక్తిగా మారే అవకాశముంది.

**- ఫిరోజ్ ఖాన్**
9640466464

# కొత్త పార్టీ అనేక ప్రశ్నల సందిగ్ధం



తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అగ్రరాజ్యం అమెరికాలో 'ది అమెరికన్ పార్టీ' స్థాపించిన విషయం అందరికీ తెలిసిందే. పట్టు విడువని విక్రమార్కుడిలా తన కార్య నిర్వహణ కొనసాగుతున్న క్రమం మనందరం గమనిస్తూనే ఉన్నాం. అంతరిక్ష ప్రయోగాలు, వ్యాపారాలతో తనదైన ప్రత్యేకత చాటు కొంటున్నాడు. అమెరికా రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ తనదైన మార్కు చాటుకుంటున్నాడు. తను స్థాపించిన పార్టీ ప్రభావం ఎంత వరకు ఉంటుందో ఒక్కరోజులో చెప్పనప్పటికీ అక్కడి ప్రజలలో కొత్త ఊహలు చిగురుస్తున్నాయి. ప్రజలు ట్రంప్ వెంట ఉంటున్నారా! లేక మస్క్ వెంట నడుస్తున్నారా! అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు మస్క్ పార్టీ పెట్టడానికి ప్రధానమైన కారణాలను ఒకసారి విశ్లేషిస్తే ట్రంప్‌తో విభేదాలు, టెస్లా కార్ల విషయంలో సంభవించే పరిమితులు, వన్‌బిగ్ బిల్లుపై వ్యతిరేకత ఇలాంటివన్నీ చెప్పవచ్చు.మరో విధంగా ఆలోచిస్తే ట్రంప్ విధానాలు మస్క్‌కు వ్యతిరేకంగా ఉండటమే ప్రధాన కారణమని చెప్పినప్పటికీ అక్కడి అమెరికా ప్రజలకు, భారతీయులకు ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయని చూస్తే అక్కడి మన భారతీయులు 5.2 మిలియన్స్, చైనీస్ 5.5 మిలియన్స్, యూఎస్ఏ అమెరికన్స్ 250 మిలియన్స్, ఇతరులు 47 మిలియన్స్ ఉన్నారు. యూఎస్ఏ అమెరికన్స్ అందరికీ ఓటు హక్కు కలిగి ఉంటుంది. మిగతా వారందరికీ కూడా ఓటు హక్కు కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉంటుంది. వీరి మద్దతు ఎటువైపు ఉంటుంది అనేది ప్రధాన అంశంగా మారు తుంది. అమెరికా ఓటర్లలో రిపబ్లిక్ , డెమొక్రటిక్ పార్టీలతో రెండు ప్రధానంగా ఉన్నప్పటికీ నేడు కొత్త పార్టీగా ఆవిర్భ వించిన 'ది అమెరికన్ పార్టీ' వైపు ఎంతమంది తమ మద్దతు ఉంటుందో ఒక పరిణామం అయితే, దాదాపు పది శాతం ఓట్లతో ఇతర దేశాలు అందరూ కలిపిన ఒక మద్దతు ఉంటుందని చెప్పవచ్చు. సౌత్ ఆఫ్రికా నుంచి వచ్చినటువంటి ఎలాన్ మస్క్ తన ప్రస్థానాన్ని అమెరికాలో సాగిస్తున్న తన వైపు మద్దతు అమెరికన్లు ఎంతవరకు ఇస్తారో అనే విషయం ప్రధానమైనది. ఎందుకంటే ఆఫ్రికా నుంచి ఇక్కడికి వచ్చి స్థానిక అమెరికన్ల ప్రభావాన్ని ఎంత మేరకు చూపుతాయన్నది ప్రశ్నగా మారింది.

సాధారణంగా ఇక మన భారతీయుల సంతతికి చెందిన వారందరూ అక్కడ ఎక్కువ మట్టుకు అమెరికన్ పౌరసత్వం సొంతం కాగానే అంతవరకు డెమొక్రటిక్ వైపు ఉన్న వారు అమెరికన్ పౌరసత్వం పొందగానే మార్పులు ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంపు, మస్కుల కొద్ది రోజుల ప్రయాణంలో తలెత్తిన విభేదాల పర్యవసానంగా ఏర్పడిన పార్టీ రెండు ప్రధాన పార్టీలను ప్రభావితం చేయటంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పే విషయంలో 200 ఏళ్లకు పైగా 2 పార్టీలు ప్రధానంగా కొనసాగుతున్నవి. వందల ఏళ్ల చరిత్ర కలిగిన అస్తిత్వంతో కూడిన పార్టీల మద్దతుదారులు కొత్తగా ఏర్పడిన పార్టీలో మనుగడ సాగించడమే ప్రశ్న?. రాజకీయాల్లో ఏర్పడినటువంటి వ్యతిరేకత మూలంగా ట్రంప్‌తో మాస్క్‌కు భేదాలు ఏర్పడినప్పటికీ ఆ విభేదాలు శాశ్వ తమా.! తాత్కాలికమా.! అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనేక పార్టీలు అమెరికాలో పుట్టుకొచ్చినప్పటికీ కేవలం రెండు పార్టీల ప్రధానంగా కొనసాగుతున్న ప్రభుత్వం. అపర కుబేరుడు మస్క్ వ్యాపారం ద్వారా రాజకీయాలను శాసించే ప్రయత్నంలో వందల ఏళ్ళ చరిత్ర కలిగిన పార్టీలను శాసించే విషయంలో తను ఎంత వరకు ముందుకు సాగు తాడు! అనే భిన్న వాదనలున్నప్పటికీ కొత్త రాజకీయ పరిణామ క్రమం మొదలయ్యింది అని చెప్పక తప్పదు. 2025 సంవత్సరంలో వన్ బిగ్ బ్యూటి ఫుల్ బిల్లుకు ముందు, తర్వాత మార్పులు అనేకంగా కనిపిస్తాయి.

**- డా. చిటికెన కిరణ్ కుమార్**
9490841284



# ప్రభుత్వ తపనంతా మీ బంగారు భవిత కోసమే..

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు.
- సద్వినియోగం చేసుకోండి..
- మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ




కొండపల్లి, జూలై 10 (మనం న్యూస్) ప్రభుత్వ తపనంతా చిన్నారుల బంగారు భవిత కోసమేనని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 2.0)లో కలెక్టర్ లక్ష్మీశ కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ రమ్యకీర్తనలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యా శాఖా మంత్రి చిన్నారులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పీటీఎం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 1,453 పాఠశాలల్లో దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా మెగా పీటీఎంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కూడా పీటీఎం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తోందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని.. మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. డాక్టర్, ఇంజనీర్,శాస్త్రవేత్తలు, ఐఏఎస్, ఐపీఎస్.. ఇలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని నిజాయితీతో కష్టపడాలని సూచించారు. పాఠశాల దేవాలయం వంటిదని.. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందని.. కేవలం ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు ఇప్పుడు ప్రభుత్వ బడుల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు హరిత విస్తీర్ణం పెంపు ఎంతో ముఖ్యమైనదని.. చిన్నప్పటి నుంచే పర్యావరణం పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేందుకు, సామాజిక బాధ్యతను గుర్తు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ పాస్పోర్టు అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. తాను నాటిన మొక్క ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా విద్యార్థి పాయింట్లు దక్కించుకునే వినూత్న కార్యక్రమమే గ్రీన్ పాస్పోర్టు అని వివరించారు. విద్యార్థులు తమ తల్లుల పాదాలను కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. మెగా పీటీఎంలో భాగంగా తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించి, వీజేతలకు బహుమతులు అందజేశారు. అమ్మ పేరిట ఓ మొక్క కార్యక్రమం ద్వారా కలెక్టర్ లక్ష్మీశ.. విద్యార్థులు, తల్లిదండ్రులకు మొక్కలు అందించారు.

పాఠశాల ప్రగతి నివేదికను ప్రధానోపాధ్యాయిని వివరించగా.. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కలెక్టర్ లక్ష్మీశ కూడా కోలాటం ప్రదర్శనలో ఉత్సాహంగా పాలుపంచుకొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. సెల్ఫీ స్టాండ్ వద్ద ఫొటో దిగారు. పాఠశాల ప్రాంగణంలో ఓ మొక్క నాటారు. కార్యక్రమంలో డీఈవో యువీ సుబ్బారావు, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, విద్యా కమిటీ ఛైర్పర్సన్ షేక్ బాజీబీ, పాఠశాల హెచ్ఎం బి.హేమలత, జనసేన నాయకులు అక్కల గాంధీ, ఈగెల్ సెల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ గుడిలో మహా పూర్ణాహుతి



విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్): ఇంద్రకీలాద్రిపై గురువారం నాడు అమ్మవారు పౌర్ణమి మూడు రోజుల పాటు జరిగిన మహా పూర్ణాహుతి కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణ, ఉత్సవ సమాప్తి నిర్వహించారు. గురువారం ఘనంగా ముగిశాయి. పౌర్ణమి సందర్భముగా గురువారం అమ్మవారు (బంగారు) స్వర్ణ కవచ అలంకారం తో పాటు, శాకంబరీ దేవి గా వివిధ రకములైన డ్రై ఫ్రూట్స్, పళ్ళు, కూరగాయల అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ముగింపు రోజున ఆలయ స్థానాచార్య శివ ప్రసాద్ అర్చకులు వారు, వైదిక కమిటీ, వేదపండితులు, అర్చక స్వాములు కలిసి సప్తశతి హవనం, మహా విద్యా పారాయణం, శాంతి పౌష్టిక హోమం, కూష్మాండ బలి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనా నాయక్ మాట్లాడుతూ సకాలములో వర్షాలు బాగా పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, దేశం, రాష్ట్రం అభివృద్ధి బాటలో సాగాలనే సంకల్పముతో సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజుల పాటు మొత్తం 36 టన్నుల కూరగాయలతో, పండ్లు, డ్రై ఫ్రూట్స్ రైతులు, దాతలు ఇచ్చిన విరాళములు తో మాత్రమే 3 రోజులు కూడా గర్భగుడిని, ఉప ఆలయాలను కూరగాయలు, పండ్లతో ఇతర ఆలయ ఆవరణలో అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు 3 రోజులు భక్తులకు ఉచితముగా కూరగాయలతో తాయారు చేసిన 'కదంబం' ప్రసాదాన్ని అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈనెల 8 ప్రారంభమైన ఉత్సవాలు గురువారంతో ముగిసాయని, సుమారు రెండు లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆయన వివరించారు. నిర్వాహకులు ముగింపు రోజున నిర్వహించిన గిరి ప్రదక్షిణకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: పీడీఎస్‌యూ




విజయవాడ సెంట్రల్, జూలై 10 (మనం న్యూస్) ప్రభుత్వ విద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్ అన్నారు గురువారం విజయవాడ ధర్నా చౌక్ నందు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినా గాని విద్యారంగ సమస్యలు అలాగే మిగిలి ఉన్నాయన్నారు. పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ఈరోజు రాష్ట్రంలో ఉన్న విశ్వ విద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లు లేక ఇన్చార్జిల పాలనల్లో కొనసాగుతున్నాయన్నారు. ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ ల తో పాటుగా బోధనేతర సిబ్బంది పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పాఠశాలల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలో మూతపడుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9602 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 77వలన పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారని అన్నారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేస్తా ఉన్నారు, మెడికల్ కళాశాల భూములు కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. మెడికల్ విద్య ప్రైవేటీకరణ చేసే జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ లు సంక్షోభంలో ఉన్నాయన్నారు. నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. గత ఏడాది కాలంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్తవ్యస్తకు గురవుతున్నారని అన్నారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న కుక్ కామాటి వాచ్మెన్ వంటి పోస్టులు భర్తీ చేయడం లేదు సంక్షేమ హాస్టల్ అన్ని ఇన్చార్జిలతో కొనసాగుతున్నాయి సంక్షేమ హాస్టల్ లో హెల్త్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని యెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చూస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూషణం, రాజశేఖర్, మహర్షి, రాష్ట్ర సహాయ కార్యదర్సులు రాజేష్, నాని, లోకేష్, వీరేంద్ర, రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులలు మానస, సింధు, రమణ, ఆకాండ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

- ఎమ్మెల్యే ఉడా ఉమామహేశ్వరరావు



విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్)ః ప్రతి ఒక్కరికి శుద్ధిచేసిన తాగునీటిని అందిస్తాము, నియోజకవర్గం లోని అన్ని డివిజన్ లలో సబ్సిడీ ధరకే మినరల్ వాటర్ అందించే ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లను ప్రారంభించేందుకు చర్యలు చేపడతున్నామని విజయవాడ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 58వ డివిజన్ డాబా కొట్లు సెంటర్ నూజివీడు బస్టాప్ వద్ద ఆధునికరించిన ఎన్టీఆర్ సుజల స్రవంతి నగరపాలక సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో టిడిపి ప్రభుత్వ పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు తక్కువ ధరకే శుద్ధి చేసిన మంచినీరు అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలపాటు మంచినీరు అందించడం జరిగిందన్నారు. అనంతరం 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్లాంట్ నిర్వహణ నిర్లక్ష్యానికి గురైందని, ప్రజలకు ఉపయోగపడే ప్లాంటును మూసివేయాలని కూడా కౌన్సిల్లో తీర్మానం చేసేందుకు ప్రతిపాదనలు వెళ్లాయన్నారు. మరలా తిరిగి 2024 లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యానికి గురైన ప్లాంటు గురించి అధికారులతో మాట్లాడి సుమారు రు.25 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సింగ్ నగర్, వడ్డెర కాలనీ, ఇందిరా నాయక్ నగర్, నందమూరి నగర్ తదితర ప్రాంతాల వారికి 20 లీటర్ల శుద్ధి చేసిన మంచినీరు కేవలం రు.5 రూపాయలకే సబ్సిడీ ధరకు అందించడం జరుగుతుంది అని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇదే తరహా ప్లాంట్లను నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కార్పొరేటర్ లు ఎరుబోతు రమణారావు, పిరియా జగదాంబ, ఎరుబోతు శ్రావణి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష

- తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



విజయవాడ రూరల్, జూలై 10 (మనం న్యూస్) తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో, సమాజ అంశాలపై ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం పీటీఎం 2.0 కార్యక్రమాన్ని రూపొందించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి వేదిక అని కూటమి ప్రభుత్వం భావించిందన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 నిర్వహణకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దేవినేని ఉమా స్థానిక నేతలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా శాఖలో కూటమి ప్రభుత్వం తన మార్కును చాటుతోంది. మెగా పీటీఎం 2.0 వంటి కార్యక్రమాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తాయి. ఇది విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది,' అని ఆయన పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం గురించి మాట్లాడుతూ, దేవినేని ఉమా, 'ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబంలోని పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను, ఆకాంక్షలను దేవినేని ఉమాతో పంచుకున్నారు. ఆయన వారిని ప్రోత్సహిస్తూ, విద్యలో నీతి, క్రమశిక్షణ, లక్ష్యసాధన పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. అత్యధిక మార్కులు సాధించిన 2024-25 పూర్వ విద్యార్థులు అహ్మదీ సుల్తానా, శ్రావణి, పరిమళ మరియు వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. సహపంక్తి భోజనం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సామాజిక సమన్వయం ఏర్పడిందన్నారు. వడ్లమూడి జగన్మోహన్ రావు అందజేసిన రూ.10,000 విరాళం పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడనుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. దేవినేని ఉమా ఈ సందర్భంగా, సమాజంలోని వివిధ వర్గాలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 'విద్యా రంగంలో సమాజ భాగస్వామ్యం అత్యంత కీలకం. ఇలాంటి విరాళాలు, సహకారం విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉజ్వలం చేస్తాయి,' అని ఆయన అన్నారు.

## అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే



- అన్నదానం కొరకు 50 వేలు విరాళం ఇచ్చిన ఇఒ శీనా నాయక్

విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్)ః గురువారం వి.కె.శీనా నాయక్ ప్రత్యేక శ్రేణి ఉప కలెక్టర్ కార్యనిర్వహణాధికారి వారి పుట్టినరోజు పురస్కరించుకొని అమ్మవారి ప్రాంగణంలో వారు అందుకున్న తొలి జీత భత్యముల నుండి రూపాయలు 50,000 అమ్మవారి నిత్య అన్నదానం కొరకు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని అన్నారు. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబీకులకు అర్చక స్వాములు ఆశీర్వాదం ఇచ్చారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం జూలై 10(మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం నాడు ఆయన మచిలీపట్నంలో ఈ మేరకు జాబ్ మేళాకు సంభందించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 30 కంపెనీల ఆధ్వర్యంలో ఈ నెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూ ఎలా ఉంటుందో చెప్పడమే లక్ష్యంగా 13 నుండి 15 వరకు నేషనల్ కాలేజీలలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఎవరైనా రిజిస్టర్ చేసుకోవచ్చునని తెలిపారు. అందరికీ సమయం కేటాయించి ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. మేఘా లాంటి పెద్ద కంపెనీలు సైతం రాబోతున్నాయన్నారు. ఆక్వా రంగంలో ఉన్న ప్రసిద్ధ కంపెనీలను కూడా జాబ్ మేళాకు ఆహ్వానిస్తామన్నారు. ఇప్పటికే ఆర్ ఎ ఎం పి కార్యక్రమంలో 800 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. వారిని పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఇ, సిఎం విశ్వకర్మ లాంటి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. చిన్న యూనిట్ ఏర్పాటు చేసినప్పటికీ, తర్వాత తర్వాత మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వాలు సహకారం అందిస్తాయన్నారు. జాబ్ మేళా వివరాలను గడప గడపకు వెళ్ళి సచివాలయ సిబ్బంది వివరించాలని పార్టీ కార్యకర్తలకు ఆదేశించారు. పార్టీ నాయకులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## శాకాంబరి దేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



నందిగామ టౌన్, జూలై 10(మనం న్యూస్) నందిగామ శ్రీపురంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మందిరంలో నేడు గురు పౌర్ణమి సందర్భంగా పంచామృత అభిషేకము, శాఖంబరి అలంకారము, లలిత సహస్రనామ పారాయణములు వైభవంగా జరిగాయి. అనంతరం మంత్రపుష్పం దివ్య హారతులతో నీరాజనం జరిగినది. అర్చకులు పండా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అత్యధికంగా భక్తులు శాఖంబరి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గం అద్యక్షుడు చవట నాగేశ్వరరావు, కార్యదర్శి వనమా నరసింహారావు, ట్రెజరర్ మారం సత్యనారాయణ మరియు సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగ సంఘాలు అసంతృప్తి

- ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్




3ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా విద్యాసాగర్ ఎన్నికైన సందర్భంగా కృష్ణా జిల్లా మచిలీపట్నం ఎన్జీవో భవనంలో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ సంఘాలు నష్టపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఉద్యోగ సమస్యల పరిష్కారానికి ఎటువంటి కార్యాచరణ ప్రకటించకపోవడంతో ఉద్యోగ సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి అని అన్నారు. నిర్మాణాత్మకమైన ప్రభుత్వంకు పూర్తి సహాయ, సహకారాలు అందించమని అన్నారు. ఇప్పటికైనా ఉద్యోగుల డిమాండ్లను త్వరత గతిన పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పట్ల ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు.

## షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



- కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్

విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్) గురు పౌర్ణమి సందర్భంగా విజయవాడ చెరువు సెంటర్ లోని షిరిడి సాయిబాబా మందిరం (చిన్న సాయిబాబా గుడి) లో చెరువు సెంటర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. భజనలు, కీర్తనలతో పలువురు భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ బావి శెట్టి శ్రీనివాస్ , జనసేన లీగల్ సెల్ గంజి పవన్, జనసేన 38 వ డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, జనసేన సిటీ జాయింట్ సెక్రెటరీ గన్ను శంకర్, బీజేపీ నాయకులు గన్నవరపు శ్రీనివాస్, దుర్భేశుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, జూలై 10,(మనం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా అభ్యర్థన మేరకు భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తరుపున 30 మంది వికలాంగులకు బ్యాటరీ సైకిళ్లను రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయని, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువ చేయడం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కృష్ణాజిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్ పెంపుదల చేసి అనేకమందికి ఆర్థికంగా ప్రభుత్వం సహకరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథం, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి
- జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు, జూలై 10మనం న్యూస్:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖ మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగే విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.. తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఆ కష్టాన్ని గుర్తుంచుకుని, బాగా చదివి, మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని వారికి ఆసరా గా నిలవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.. పదవ తరగతి మొదటి మెట్టు అని, ఇందులో మంచి మార్కులు సాధించి, అదే ప్రేరణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలో మంచి ప్రవర్తనతో మెలగాలని, బాగా చదువుకోవాలని, తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలని, ఇవన్నీ ఆచరిస్తే విలువ, గౌరవం పెరుగుతుందని హితవు పలికారు. పక్క వారితో పోల్చుకుని, తాను బాగా చదవలేమని న్యూనతా భావంతో ఉండొద్దని, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని కలెక్టర్ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు... కనీస నైపుణ్యాలను సాధించడం పై దృష్టి పెట్టాలని, చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు..తామంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్ళమే అని, తాను కూడా రెసిడెన్షియల్ స్కూల్ లో చదివానని కలెక్టర్ గుర్తు చేశారు..ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు..ఉపాధ్యాయుల బోధనతో, ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని స్ఫూర్తిగా పెట్టుకుని, పోటీ తత్వాన్ని పెంచుకుని, తమలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు..పాఠశాలలో ఉన్న సమస్యలను ఒక నెల లోపు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలిస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?ఈరోజు ఎంతమంది హాజరు అయ్యారు?ఎన్ని సెక్షన్ లు ఉన్నాయి? ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారు అని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత ఖచ్చితంగా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ను ఆదేశించారు.. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశంలో కూర్చుని పరిశీలించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున , బీసీ సంక్షేమ గృహం సరిపోవడం లేదని అదనంగా మరో బీసీ



సంక్షేమ వసతి గృహం కావాలని, నీటి సమస్యను పరిష్కరించాలని హెడ్ మాస్టర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం వంట గదిని పరిశీలిస్తూ కోడి గుడ్లు నాణ్యతగా ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...6 వ తరగతి చదువుతున్న మానస అనే అమ్మాయి 2 రోజుల క్రితం కొత్తగా హాస్టల్ జాయిన్ అయ్యాయని ఏడుస్తుంటే కలెక్టర్ ఆ అమ్మాయిని ఓదార్చి, చాక్లెట్ ఇచ్చి, బాగా చదువుకోవాలని, తల్లితండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు.. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివృద్ధి గురించి పాస్పోర్ట్ లో రికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

బాగా చదువుకోవాలని సూచించారు..పూర్వపు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు కైవసం చేసుకున్న మేఘన, లావణ్య, తనిష్క 10 వ తరగతిలో ఏ విధంగా మార్కులు సాధించాలని, మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు.. పోలీస్ అధికారులు గంజాయి, డ్రగ్స్ వాడకం, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు...విద్యార్థుల తల్లిదండ్రులు మ్యూజికల్ చైర్స్,కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు..సమావేశంలో డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, జడ్పీటిసి సుంకన్న, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలు మారలేదు

- రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు జూలై 10మనం న్యూస్:** ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైఎస్సార్సీపీ నేతలు ఇంకా మారలేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్లోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి



సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్లి వీటన్నింటిని వివరించి ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి గురించి అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మరో రెండు మూడు దశాబ్దాలు ఇలాగే కొనసాగితే దేశంలో నెంబర్ వన్ స్టేట్గా ఏపీ ఉంటుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే.. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం వైఎస్సార్సీపీ పార్టీ నాయలకులకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నప్పటికీ ఆయన ఇంకా వాటిని సమర్థించుకోవడం తగదన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ ఎవరో ఏదో మూలన చెప్పిన వ్యాఖ్యలను పట్టుకుని దాన్నే పెద్దగా చూపిస్తూ సాక్షి పేపర్లో, ఛానెల్లో వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సాక్షి పేపర్ను, ఛానెల్ను బ్యాన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్పొరేటర్ విజయ్ లక్ష్మీ, వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇంఛార్జ్లు పాల్గొన్నారు.

# రండి.. తేల్చుకుందాం

- కాంగ్రెస్ హామీలపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో చర్చిద్దామా?
- ఆడబిడ్డలకిచ్చిన హామీలు పింఛన్ల పెంపు ఎమైనయ్?
- సీఎం రేవంత్ రెడ్డికి కవిత సవాల్



**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, మహిళలందరితో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్కు వస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదేపదే కేసీఆర్ను అసెంబ్లీకి రావాలని కోరడాన్ని ప్రస్తావిస్తూ, తాము చర్చకు సిద్ధమంటూ కవిత ప్రతి సవాల్ చేశారు. తెలంగాణ జాగృతి నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. 'ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి? పింఛన్ల పెంపు సంగతేమిటి? ఈ అంశాలపై చర్చించేందుకు మేం సిద్ధం. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్కు రండి, తేల్చుకుందాం' అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని, ఆయన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా 'రైల్ రోకో' నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీల సమస్యను ప్రస్తావించిన కవిత, వాటిని తెలంగాణలో విలీనం చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని కోరారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హర్షం**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తర భారతంలో భూకంపం

**ఢిల్లీ, జూలై 10 :** ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ, ఎన్సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. ఉదయం 9.04 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.4గా నమోదైంది. హరియాణాలోని ఝుజ్జర్కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉతరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## చక్రవర్తి అవసరం లేదన్న బ్రెజిల్..

# 50 శాతం సుంకం విధించిన ట్రంప్

**వాషింగ్టన్, జూలై 10 :** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను వేధిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల తమ విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డిసిల్వా గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇలా సుంకాలు విధించడం గమనార్హం.

ఆగస్టు 1 నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని ట్రంప్ తెలిపారు. బ్రెజిల్ స్వేచ్ఛా ఎన్నికలపై దాడులు చేస్తోందన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లూలాను ఉద్దేశించి రాసిన లేఖలో బోల్సోనారోపై దేశం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. ఆయనపై జరుగుతున్న విచారణ కూడా ఆపేయాలన్నారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై యూఎస్ దర్యాప్తు ప్రారంభించనున్నట్లు తెలిపారు.



మరోవైపు.. బోల్సోనారోకు మద్దతుగా బ్రెజిల్లోని యూఎస్ రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అందులో బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు వాషింగ్టన్కు బలమైన భాగస్వాములని పేర్కొంది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది.

2020లో బ్రెజిల్లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్లో విచారణ జరుగుతుంది. ఈ తిరుగుబాటు కుట్ర నిజమని తేలితే స్థానిక చట్టాల ప్రకారం శిక్ష పడే అవకాశం ఉంది.

## హసీనాపై తీవ్ర నేరాభియోగాలు

### ఇంటర్నేషనల్ క్రిమినల్ ట్రైబ్యునల్

**హేగ్వే, జూలై 10 :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ గురువారం అభియోగాలు మోపింది. వీటిపై ఆగస్టు 3వ తేదీన విచారణ చేపట్టనుంది. ''బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జామన్ కాన్ కమల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చౌధ్రీ అబ్దుల్లా అల్ మమ్ను ఐసీటీ నేరాభియోగాలు మోపింది'' అని ప్రాసిక్యూషన్ లాయర్ మీడియాకు వెల్లడించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో జులై-ఆగస్టులో జరిగిన ఉద్యమాన్ని అణచివేసేందుకు ఆమె ప్రయత్నాలు చేసినట్లు ప్రాసిక్యూటర్ వెల్లడించారు. ఉద్యమకారులను భారీ సంఖ్యలో చంపించడం, హింసించడం వంటి నేరాభియోగాలు కూడా ఆమెపై ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ విచారణకు మమున్ మాత్రమే వ్యక్తిగతంగా హాజరుకానున్నారు. ఉద్యమకారులను అణచివేయమని హసీనా ఆదేశిస్తున్నట్లు చెబుతున్న ఓ ఆడియో క్లిప్ను పశ్చిమ దేశాలకు చెందిన మీడియా సంస్థ వెలుగులోకి తెచ్చింది. సీనియర్ పోలీసు అధికారికి ఈ ఆదేశాలు జారీ చేసినట్లు సదరు సంస్థ పేర్కొంది. గతేడాది ఆగస్టులో జరిగిన విద్యార్థి ఉద్యమం కారణంగా హసీనా ప్రభుత్వం అధికారం కోల్పోయింది. ఆ తర్వాత ఆమె భారత్కు వచ్చి ఆశ్రయం పొందారు.

## నాడు సంజయ్ గాంధీ

# బలవంతపు కు.ని. ఆపరేషన్లు

- ఎమర్జెన్సీ' రోజులపై శశిథరూర్

**ఢిల్లీ, జూలై 10 :** భారత చరిత్రలో ఎమర్జెన్సీ రోజులను కేవలం చీకటి అధ్యాయంగా మాత్రమే గుర్తుంచుకోకూడదని కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ అన్నారు. దాన్నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి ఇటీవల 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ మలయాళ డైలీకి థరూర్ వ్యాసం రాశారు. అందులో ఎమర్జెన్సీ సమయంలో సంజయ్ గాంధీ వ్యవహరించిన తీరును ఎండగట్టారు. నాడు ఆయన బలవంతంగా జరిపించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ఎవరూ మర్చిపోలేరన్నారు.

''1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకు దాదాపు రెండేళ్ల పాటు దేశంలో ఎమర్జెన్సీ విధించారు. నాడు క్రమశిక్షణ కోసం చేపట్టిన ఆ చర్యలు.. మాటల్లో చెప్పలేని క్రూరత్వానికి దారితీశాయి. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ గ్రామీణ ప్రాంతాల్లో వాసెక్టమీ క్యాంపెయిన్లు నిర్వహించి బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించారు. ఏకపక్షంగా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకోవడం కోసం హింసను ఎంచుకున్నారు. ఆ సమయంలో అదుపులేని శక్తి నిరంకుశత్వానికి దారితీసింది. ఆ



తర్వాత ఈ చర్యలను 'దురదృష్టకరంగా' అభివర్ణించినప్పటికీ.. ఆ రోజులను ఎవరూ మర్చిపోలేరు'' అని థరూర్ రాసుకొచ్చారు.

''ఎమర్జెన్సీ కాలం ఇప్పుడున్న ఇండియాలా లేదు. ప్రస్తుతం మనం స్వావలంబనతో ముందుకుసాగుతున్నాం. బలమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటుచేసుకుంటున్నాం. కానీ, ఆ సమయంలో దిల్లీ లాంటి ప్రాంతాల్లో మురికివాడలను నిర్దయగా నాశనం చేశారు. వేలాదిమందిని నిరాశ్రయులుగా మిగిల్చారు. వారి సంక్షేమం గురించి పట్టించుకోలేదు. ప్రాథమిక హక్కులను అణగదొక్కి.. భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకున్నారు. ఇవన్నీ భారత రాజకీయాల్లో మాయని మచ్చగా మిగిలాయి. ఆ రోజులను కేవలం చీకటి అధ్యాయంగానే గుర్తుంచుకోకూడదు. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి'' అని థరూర్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

# బీఎల్ఐఎస్సీ పరీక్షలు వాయిదా

## అంబేద్కర్ వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ నెల 12 నుంచి 16 వరకు జరగాల్సిన బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ బీఎల్ఐఎస్సీ పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలోనే పరీక్ష తేదీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు విద్యార్థులు విశ్వవిద్యాలయ వెబ్సైట్ను కానీ వారి వారి సంబంధిత అభ్యాసకుల కేంద్రాలను సందర్శించాలని సూచించారు.

# కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదన్నారుగా...

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూలై 10 :** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ''సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు'' అని పేర్కొన్నారు.



నాయకత్వం రొటేషన్ పార్టీ హైకమాండ్ టైమ్లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్గాంధీ అపాయింట్మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు.

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు.

మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.



## దేవనకొండకు 32 కిలోల కంది విత్తనాల పంపిణీ

- వ్యవసాయ అధికారి ఉషారాణి

**దేవనకొండ, జూలై 10(మనం న్యూస్):** దేవనకొండ మండలానికి 32 కిలోల కందులు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఉషారాణి పేర్కొన్నారు. గురువారం రైతు సేవ కేంద్రంలో ఎల్ఆర్‌జి 105 రకం కంది విత్తనాలను సబ్సిడీ కింద ఇవ్వడం జరిగింది. సబ్సిడీ కింద కందులు కావలసినవారు ఆధార్ కార్డు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి గింజల రంగన్న, దేవనకొండ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్, మలకన్న, వేలంకూరు సర్పంచ్ విజయభాస్కర్, డీలర్ రంగడు, పల్లె దొడ్డి రామాంజనేయులు, ఏఈఓ రంగన్న, వీఏ కళావతి, రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల భవిష్యత్తు

- విద్య స్థాయి పాఠశాల అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- పిల్లల ప్రగతికి సమాజం పాత్ర ఎంతో కీలకం ఐసీ రామకృష్ణ



**ఆదోని, జూలై 10(మనం న్యూస్):** టీడీపీ ఆదోని ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, ఇందిరానగర్ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న ఐ.ఇ. రామకృష్ణ (అడ్వకేట్) స్థానిక రామాలయం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల హెచ్.ఎం. మునీర్, విద్యా కమిటీ చైర్మన్ గౌస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా స్థాయి, తల్లిదండ్రుల భాగస్వామ్యం, పాఠశాల అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం. పిల్లల భవిష్యత్తు మోసే ఈ సంస్థలను ప్రోత్సహించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు మునీర్ మాట్లాడుతూ, పిల్లల అభ్యాసంపై మరింత దృష్టి పెట్టేందుకు పేరెంట్స్ మీటింగ్లు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో బీఎల్వోల పాత్ర కీలకం

- ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్




**తుగ్గలి, జూలై 10(మనం న్యూస్):** ఓటర్ జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారులదే కీలక పాత్ర అని ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్ పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో గురువారం జరిగిన బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బిఎల్వోలు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలోనే ఇళ్లను సర్వే చేసి కొత్త ఓటర్లు నమోదు చేయాలని సూచించారు. ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిదిద్దాలని తెలిపారు. అన్ని రకాల సమాచారాన్ని మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని బూత్ లెవెల్ అధికారులకు ఆర్డీవో భరత నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి తహశీల్దార్ యస్.రవి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ సుదర్శనం, ఆర్ఐ వెంకట రాముడు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో పారిశుధ్య లోపం

- తెర్నేకల్ మెయిన్ స్కూల్ వద్ద చెత్తాచెదారం
- తాగునీటి ట్యాంకు వద్దే పారిశుధ్య తాండవం!
- గ్రామ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల్లో అధికారుల నిర్లక్ష్యం




**దేవనకొండ, జూలై 10(మనం న్యూస్):** దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని ప్రధాన పాఠశాల వద్ద చెత్తా చెదారం పెరిగిపోతుంది. పాఠశాల వద్ద చెత్తాచెదారం పెరిగిపోతుంది. పిల్లలు చదువుకునే ప్రాణాంగం వద్ద రోజురోజుకు మురికితో నిండిపోతుంది. ఇది చాలనట్లు స్కూలు సమీపంలోని తాగునీటి ట్యాంకు వద్దే పారిశుద్ధ్యం కనిపిస్తుంది. గ్రామస్తులు, తల్లిదండ్రులు ఈ పరిస్థితిని గమనించి అధికారుల దృష్టికి తీసుకెళ్లేనా...? స్పందన లేకపోవడం ఆవేదన కలిగిస్తుంది. తాగునీటి వద్ద పారిశుద్ధ్యం ఉండటం వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై ముప్పు పొంచి ఉంది. చెత్తను తక్షణమే తొలగించడమే కాకుండా, శానిటేషన్ నిర్వహణపై అధికారులు జాగ్రత్త తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



**తుగ్గలి, జూలై 10(మనం న్యూస్):** తుగ్గలి మండలం పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో వెలసిన శ్రీ వైశ్యరాయ ఆలయంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధల తో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి, వ్యాసరాజ మహాముని, షిరిడి సాయిబాబా స్వాముల కు పూజలు నిర్వహించారు. అలాగే వేద పండితులు హోమం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వైశ్యరాయ ఆలయం నిర్వాహకుడు ఎర్ర లింగన్న మాట్లాడుతూ గురు పూర్ణిమ వేడుకలలో పాల్గొన్న కుటుంబాలకు సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు.ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, బాగుంటుందన్నారు. వివాహాలు కూడా త్వరగా జరుగుతాయన్నారు. ఈరోజు ప్రతి హిందువు తనకి తోచినంత దానం ఇతరులకు చేయాలని ఆయన తెలిపారు.

# పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- టీడీపీ శ్రేణులతో ఇంటింటికీ కరపత్రాలు
- పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**తుగ్గలి, జూలై 10(మనం న్యూస్):** రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు. గురువారం తుగ్గలి మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రాముల విజయ్, శ్రీనివాసలు గౌడ్ నేతృత్వంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అభివృద్ధికి మారుపేరుగా విజన్ చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్లు పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, మహిళలలు రూ.1500, నిరుద్యోగ భృతి లు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షులు వెంకటరాముడు చౌదరి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, ఎర్రగుడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, పెండెకల్ మాజీ సర్పంచ్ బర్మా వీరేష్, కొత్తూరు చక్రపాణి, మిద్దె వెంకటేశ్వర్లు, రవి, మల్లన్న బాలన్న, సంఘాల కృష్ణ, కృష్ణయ్య, ఏడవలి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



**దేవనకొండ, జూలై 10(మనం ప్రతినిధి):** విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని, ప్రధానోపాధ్యాయుడు శివరాం, సర్పంచ్ అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ రాజన్నలు పేర్కొన్నారు, గురువారం గురు పౌర్ణమి సందర్భంగా, ప్రధానోపాధ్యాయుడిని సర్పంచ్ మొగతాళి అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ రాజన్న, శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, జి.సత్యారాజు, వాల్మీకి రాఘవేంద్ర, పుల్లాపురం కిష్టన్న, బెల్లం దొడ్డి రాజు, మా భాష, ఉపాధ్యాయులు, మహమ్మద్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

- హెచ్ఎం రమేష్ నాయుడు




**కౌతాళం, జూలై 10(మనం న్యూస్):** ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి హై స్కూల్ చైర్మన్ శ్రీరాములు మరియు గ్రామ పెద్దలు, విద్యార్థి తల్లిదండ్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం, వారి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ఉందని అదే లక్ష్యంగా పేరెంట్, టీచర్ల సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందని వారు తెలిపారు.

అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ అనే బృహత్తర కార్యక్రమం పిల్లల భవిష్యత్తును ఉన్నత స్థాయిలో నిలబెట్టేందు కు దోహదపడతాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య అనేది ప్రతి ఒక్కరికి సమాన స్థాయిలో అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టి విద్యార్థి గురించి సూక్ష్మ స్థాయిలో ఆలోచించి మంచి స్కూల్ వాతావరణం, మౌలిక వసతులలో సమూల మార్పులు, తీసుకొచ్చారన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రణాళికా పద్ధతిలో గైడెన్స్ ఇచ్చి విద్యార్థులు అభివృద్ధి చెందే లా కృషి చేయాలని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకి సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను( హోలిస్టిక్ రిపోర్టు కార్డు) అందించారు.తల్లికి వందనం కాంపిటీషన్లలో బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన విద్యార్థులకు ప్రశంసలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ శ్రీరాములు ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. మృత్తిక సంగ్రహణ మహోత్సవం

- శ్రీ మఠంలో గురుపౌర్ణమి వేడుకలు
- మృత్తికకు ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతులు



**మంత్రాలయం, జూలై 10(మనం న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో అత్యంత పవిత్రమైన మృత్తిక సంగ్రహణ మహోత్సవం వేడుకలు కమనీయంగా జరిగాయి. గురువారం ఆషాఢ శుక్లా పూర్ణిమి పురస్కరించుకుని పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఉంచి శ్రీ మఠం దగ్గర నుంచి తుంగభద్ర నది సమీపంలోని తులసి వనం వరకు అశేష భక్తుల నడుమ మేళ తాళాలు మధ్య ఊరేగించారు. తులసి వనంలో మృత్తికకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి స్వర్ణ పల్లకిలో మృత్తికను ఉంచి మఠం వరకు ఊరేగించి, రాఘవేంద్ర స్వామి మూల బృందావనం ముందు ఉంచి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం మృత్తికను మూల బృందావనంపై అధిష్టించనున్నారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహయ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవచార్, కుర్డీ జయతీర్థాచార్, మఠం పండితులు, అర్చకులు, మంత్రాలయం సీఐ రామానుజులు, సాంస్కృత పాఠశాల విద్యార్థులు, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు వివరించడమే తొలి అడుగు

- మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, జూలై 10(మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రగతిని ప్రజలకు వివరించడమే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయన గ్రామ నాయకులు రంగన్న, దబ్బుల రోగప్ప, లక్ష్మన్నలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా? లేదా? అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కేవలం రాజకీయ ప్రచారం కాకుండా ప్రజలతో ప్రత్యక్షంగా అనుసంధానం సాధించేందుకు మంచి అవకాశం అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు స్పందన ఆశాజనకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎలసి డీసీ వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర, టీడీపీ నాయకులు చావిడి వెంకటేష్, ఆర్.లక్ష్మన్న, దేవదాసు, బీరప్ప, వీరేష్, క్లస్టర్, బూత్ ఇన్చార్జు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరిస్తా




- ఎంపీడీవో జ్యోతి

**దేవనకొండ, జూలై 10(మనం న్యూస్):** దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఎంపీడీవో జ్యోతి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, తెలుగుదేశం నాయకులు, చిన్న రాముడు, మంచాల చిన్న తిమ్మప్ప, అలాగే జనసేన నాయకులు, మాల లక్ష్మన్న, మాల రాముడు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఎంపీడీవో ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణగా మెలగాలి



**దేవనకొండ, జూలై 10(మనం న్యూస్):** తెర్నేకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థుల క్రమశిక్షణగా మెలగాలని ప్రధానోపాధ్యాయుడు ఎస్.జైరామ్ అన్నారు. గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ వీరేష్‌లు గురువారం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.రాజన్న, మాజీ ఉప సర్పంచ్ జి.సత్తిరాజు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఎంకప్ప, కమిటీ మెంబర్లు, ఉపాధ్యాయురాలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం శక్తి యాప్




**మహానంది, జూలై 10(మనం న్యూస్):** మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ రూపొందించిందని,శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే అత్యవసర సమయంలో సహాయం పొందవచ్చని హెడ్ కానిస్టేబుల్లు ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం, బుక్కాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నంద్యాల ఏఎస్పి ఆదేశాల మేరకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో మహిళలకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.యాప్పు డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్కు కనెక్ట్ అవుతుందన్నారు. అత్యవసర సమయాల్లో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మొబైల్ను 5సార్లు షేక్ చేస్తే కంట్రోల్ రూమ్కు అలర్ట్ వస్తుందని చెప్పారు. అలర్ట్ వచ్చిన ఐదు నిమిషాల్లో పోలీసులు అక్కడకు చేరుకుని బాధిత మహిళకు సహాయం చేస్తారని తెలిపారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిసలు అవకుండా ఉండాలన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.ఆపద సమయాల్లో మహిళలకు అత్యంత అవసరమైన సమయాల్లో 100,మరియు 112 నెంబరుకు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందవచ్చునని తెలిపారు. సైబర్ నేరానికి గురైనప్పుడు 1930 నెంబర్ కు సమాచారం ఇవ్వడం ద్వారా, తగిన సలహాలు సూచనలతో నేరాలపై అవగాహన పొంది వీటిపై కేసు నమోదు చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- జనసేన పార్టీ ఇన్చార్జి బి.లక్ష్మన్న




**మంత్రాలయం, జూలై 10(మనం న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట అధ్యక్షులు బి. లక్ష్మన్న అన్నారు. గురువారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి తండ్రి గురువు దైవం నలుగురు ఈ ప్రపంచంలో పూజింపదగిన వ్యక్తులని తల్లి తండ్రి తర్వాత గురువుకు మూడో స్థానం ఇచ్చారని నాలుగో స్థానం దైవానికి ఇచ్చారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో కూడా రాణించి మన స్కూలును జిల్లాలోనే కాక రాష్ట్రంలోను మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక ఇంట్లో ఎంత మంది చదివే వాళ్ళు ఉంటే అంతమందికి సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారు. స్కూల్స్ లో ఏమైన సమస్యలు ఉంటే ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఎంఈఓ రాగన్న ,ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఫుట్బాల్ క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థిని ముస్కాన్‌కు ఆయన రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. అంతకు ముందు ఎంఈఓ రాగన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య లకు ఘన సన్మానం చేసి రాఘవేంద్ర స్వామి మెమోంటో అందించారు. వాల్మీకి బి.లక్ష్మన్న, డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, ఎమ్మార్వో రమాదేవి కూటమి నాయకులు డీసీ తిమ్మప్ప, వరదరాజులు, ఎంపీటీసీ వెంకటేష్ రాఘవేంద్ర, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని సైతం బంగారంగా మార్చే శక్తి గురువులది

- ఎమ్మెల్యే డా.పార్థసారథి




**ఆదోని, జూలై 10(మనం న్యూస్):** మట్టిని కూడా బంగారంగా మార్చే శక్తి గురువులలో ఉందని ఎమ్మెల్యే డా.పార్థసారథి అన్నారు. గురువారం ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్లను నిర్వహిస్తున్నాం. ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నాం. కూటమి ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో నూతన వసతులు ప్రవేశపెట్టాం. ఇవన్నీ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు అని వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.13,000 అందిస్తున్నట్టు, మధ్యాహ్న భోజన పథకం కింద రుచికరమైన, పౌష్టికాహారాన్ని సన్న బియ్యంతో సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి మంచి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడూ లేదు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ఏ విద్యార్థికైనా కష్టం వచ్చినప్పుడు అర్ధరాత్రి అయినా తనను కలవొచ్చని, వెంటనే సమస్య పరిష్కరించడానికి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# టీమిండియా చెత్త రికార్డు.. ప్రపంచంలోనే తొలి జట్టుగా

ఇంగ్లండ్ గడ్డపై టాస్ విషయంలో టీమిండియాను బ్యాడ్ లక్ వెంటాడుతోంది. ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ లో వరుసగా మూడో మ్యాచ్ లోనూ భారత కెప్టెన్ శుబ్ మన్ గిల్ టాస్ ఓడిపోయాడు. లార్డ్స్ వేదికగా ప్రారంభమైన మూడో టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు తొలుత బ్యా టింగ్ ఎంచుకుంది. అయితే అంతర్జాతీయ క్రికెట్ లో ఈ ఏడాది ఆరంభం నుంచి భారత్ టాస్ ఓడిపోవడం ఇది వరుసగా 13వ సారి కావడం గమనార్హం.

ఈ క్రమంలో టీమిండియా ఓ చెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. అంతర్జాతీయ క్రికెట్(మూడు ఫార్మాట్లు)లో వరుసగా అత్యధిక సార్లు టాస్ ఓడిపోయిన జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ పేరిట ఉండేది. విండీస్ 1999లో వరుసగా 12 మ్యాచ్ ల్లో టాస్ గెలవలేకపోయింది. తాజా మ్యాచ్ తో విండీస్ ను మెన్ ఇన్ బ్లూ అధిగమించింది.

# చరిత్ర సృష్టించిన జో రూట్..



## ప్రపంచంలోనే తొలి ప్లేయర్‌గా జో రూట్

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ అరుదైన ఘనత సాధించాడు. టీమిండియాపై టెస్టుల్లో 3000 పరుగులు మైలురాయిని అందుకున్న తొలి బ్యాటర్ గా వరల్ రికార్డు సృష్టించాడు. లార్డ్స్ వేదికగా భారత్ తో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో 45 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఫీట్ నమోదు చేశాడు.

ఓవరాల్ గా టెస్టుల్లో ఒక జట్టుపై బ్యాటర్ 3000 పరుగులు చేయడం ఇది మూడో సారి. రూట్ కంటే ముందు వెస్టిండీస్ దిగ్గజం గ్యారీ సోబర్స్ ఇంగ్లాండ్, సచిన్ టెండూల్కర్ ఇంగ్లండ్ పై ఈ ఫీట్ సాధించారు.

**ఇంగ్లండ్ వర్సెస్ భారత సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్లు వీరే..**

జో రూట్ - 3007
సచిన్ టెండూల్కర్ - 2535
సునీల్ గవాస్కర్ - 2483
సర్ అలస్టెయిర్ కుక్ - 2431
విరాట్ కోహ్లీ - 1991

# 'బాగుందిరా మావ'..
## నితీష్ రెడ్డిని తెలుగులో ప్రశంసించిన గిల్!

లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్ తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ తన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తన అద్భుత బౌలింగ్ తో భారత జట్టుకు ఒకే ఓవర్ లో రెండు వికెట్లు అందించాడు. తన తొలి ఓవర్ లోనే ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీని పెవిలియన్ కు పంపాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్ వంటి పేసర్లు వికెట్ తీసేందుకు శ్రమించిన చోట.. నితీశ్ తన గోల్డెన్ ఆర్మ్ తో ఇంగ్లండ్ కు ఊహించని షాకిచ్చాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా ఈ ఆంధ్ర ఆల్ రౌండ్ బౌలింగ్ ను ఎదుర్కొవడానికి ఇబ్బంది పడ్డారు. ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్ చేసి జో రూట్ వంటి బ్యాటర్లకు సైతం చుక్కలు చూపించాడు.

ఈ క్రమంలో నితీశ్ను భారత కెప్టెన్ శుబ్ మన్ గిల్ తెలుగులో ప్రత్యేకంగా అభినందించాడు. 'బౌలింగ్ బాగుందిరా మావ'అంటూ ప్రశంసించాడు. అతడి మాటలు స్టంప్ మైక్ లో రికార్డ్ అయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

# గురుదత్‌కు మెల్‌బోర్న్ వేదికగా వందేళ్ల నివాళి

ప్రముఖ నటుడు, దర్శక చిత్రనిర్మాత గురుదత్ శతజయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళిగా..ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్(ఐఎఫ్ఎఫ్ఎం) ఆయన ప్రత్యేక చిత్రాలను 2025వ ఎడిషన్ లో భాగంగా ప్రదర్శించనుంది. దీనికోసం స్వయంగా ఆయన దర్శకత్వం వహించిన 'ప్యాసా'(1957), 'కాగజ్ కే ఫూల్'(1959) చిత్రాలను ఎంపికచేసింది. ఈ ప్రత్యేక నివాళిపై ఐఎఫ్ఎఫ్ఎం ఫెస్టివల్ డైరెక్టర్ మితు భౌమిక్ లాంగే తన ఆలోచనలు పంచుకున్నారు. ''ఈ నివాళి ఆయన ప్రతిభను గుర్తుంచుకునేందుకు, కొత్త తరం ప్రేక్షకులకు ఆయన కాలాతీత రచనలను పరిచయం చేయడానికి మా వినయ పూర్వక మార్గం''అని తెలిపారు. ఈ చిత్రోత్సవం ఆగస్టు 14 నుంచి ప్రారంభం కానుంది.



**క్లాసిక్ చిత్రాల ప్రదర్శన**

గురుదత్ శతజయంతిలో భాగంగా ఆయన నటించిన క్లాసిక్ చిత్రాలు మళ్లీ వెండితెరపై ప్రదర్శితం కానున్నాయి. ఈ ఐకానిక్ సినిమాలను ఆగస్టు 8నుంచి 10వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేకంగా ప్రదర్శించనున్నట్లు అల్ట్రా మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థ ప్రకటించింది. 'ప్యాసా', 'ఆర్ పార్', 'చౌదవీ కా చంద్', 'మిస్టర్ అండ్ మిసెస్ 55', 'బాజీ' లాంటి దత్ అత్యంత ప్రసిద్ధ చిత్రాల పునరుద్ధరించిన వెర్షన్ లు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటాయి. ఈ చిత్రాల పునరుద్ధరణను కేంద్రప్రభుత్వ జాతీయ చలనచిత్ర వారసత్వ మిషన్ కింద జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ(ఎన్ఎఫ్డీసీ), నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా(ఎన్ఎఫ్ఏఐ) చేపట్టాయి.

# 'తిమ్మరాజుపల్లి TV'.. ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నాడు. అయితే, ఆయన క ప్రొడక్షన్స్ బ్యానర్ పై కొత్త ట్యాలెంట్ కు అవకాశం ఇస్తానని ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్లుగానే ఇప్పుడు ఆయన ఓ కొత్త ప్రాజెక్టును ప్రొడ్యూస్ చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ మరియు ఫస్ట్ లుక్ ను తాజాగా రిలీజ్ చేశారు.

'తిమ్మరాజుపల్లి TV' అనే టైటిల్ తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. కొత్త దర్శకుడు వి.మునిరాజు డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో సాగే ఓ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రాన్ని మేకర్స్ రూపొందిస్తున్నట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

# ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ.. ఈ మాటలు వివాదానికి దారితీస్తాయేమో : ఆర్. మాధవన్

ఆర్. మాధవన్, ఫాతిమా సనా షేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి'. వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాధవన్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ గురించి మాట్లాడారు. తన మాటలు వివాదానికి దారితీస్తాయేమోనని అన్నారు. అలాగే నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

''సహ నటీనటులపై మనకు నిజమైన ప్రేమాభిమానాలు ఉండాలి. అప్పుడే కెమిస్ట్రీ బాగుంటుంది. అలా లేకపోతే ఏ సన్నివేశమూ సహజంగా ఉండదు. నేను చెప్పే ఈ



మాటలు వివాదానికి దారితీస్తాయేమో కానీ.. వివాహం అయినవారు రొమాంటిక్ సన్నివేశాల్లో సరిగ్గా నటించలేరు. మరొకరితో కలిసి ఉంటున్నప్పుడు కెమిస్ట్రీ సరిగ్గా పండించలేరు. నా దృష్టిలో నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం అసలు సమస్యే కాదు. మన సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలే సినిమాలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. నిజ జీవితంలోనూ వయసు వ్యత్యాసం ఉన్న జంటలు ఎన్నో ఉన్నాయి. సినిమాకు కథ మాత్రమే ముఖ్యం'' అని మాధవన్ అన్నారు.

ప్రస్తుతం మాధవన్ నటించిన 'ఆప్ జైసా కోయి' విడుదలకు సిద్ధమైంది. కరణ్ జోహార్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ వేదికగా జులై 11 నుంచి అందుబాటులో ఉండనుంది. సామాజిక మాధ్యమాల ద్వారా 40 ఏళ్ల వ్యక్తితో ప్రేమలో పడిన 30 ఏళ్ల మహిళ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇక రాజమౌళి- మహేశ్బాబు కాంబోలో రానున్న SSMB29లోనూ మాధవన్ నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో ఆయన మహేశ్‌కు నాన్నగా కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# రాత్రికి రాత్రే 9 ప్రాజెక్ట్‌లలో తీసేశారు : విద్యాబాలన్

విద్యాబాలన్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె కెరీర్ తొలినాళ్లలోని చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. మోహన్‌లాల్‌తో సినిమా మధ్యలో ఆగిపోవడంతో రాత్రి రాత్రే 9 ప్రాజెక్ట్‌లలో ఆమెను తీసేశారని వెల్లడించారు. ఆమెపై ఐరెన్ లెగ్ అనే ముద్ర కూడా పడిందన్నారు. ''మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ తో కలిసి 'చక్రం' అనే సినిమాకు సంతకం చేశాను. అది కొన్ని రోజులు షూటింగ్ కూడా జరిగింది. ప్రజల్లోకి వెళ్లింది. అయితే అనూహ్యంగా ఆ చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. దీంతో ఆ సినిమా ఆగిపోవడానికి నేనే కారణమని ప్రచారం జరిగింది. నన్ను 'ఐరెన్ లెగ్' అని అన్నారు. రాత్రికి రాత్రే నేను సంతకం చేసిన 9 దక్షిణాది ప్రాజెక్ట్ ల నుంచి నన్ను తొలగించారు. కానీ, ఆ సినిమా ఆగిపోవడానికి కారణం నేను కాదు. మోహన్‌లాల్‌కు, దర్శకుడికి అభిప్రాయ భేదాల వల్ల అది ఆగిపోయింది'' అని విద్యాబాలన్ చెప్పారు. ఆ ప్రభావం తన కెరీర్ పై పడిందన్నారు. తనపై తనకున్న నమ్మకమే ఈరోజు ఈ స్థాయిలో ఉంచిందన్నారు విద్యాబాలన్. ప్రారంభంలో అమితాబ్ బచ్చన్, టబు వంటి నటీనటులు కూడా తిరస్కరణలకు గురయ్యారని గుర్తుచేసుకొని ముందుకుసాగినట్లు తెలిపారు. విశ్వాసంతో ముందుకుసాగితే ఏదోఒకరోజు కచ్చితంగా మనది అవుతుందన్నారు. ముంబయికి చెందిన విద్యాబాలన్ 2003లో ఓ బెంగాలీ సినిమాతో సినీ పరిశ్రమకు పరిచయమయ్యారు. 2005లో 'పరిణీత' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. సిల్క్ స్మిత జీవితకథ ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'ది డర్టీ పిక్చర్'తో విద్యాబాలన్ కు మంచి గుర్తింపు వచ్చింది. మహిళా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకొంటూ.. అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్నో పురస్కారాలు కూడా ఆమెను వరించాయి.








# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్.. విజయ్, రానా సహా 29మందిపై ఈడీ కేసు

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లకు సంబంధించి 29 మంది సినీ సెలబ్రిటీలు, కంపెనీలపై ఈడీ కేసులు నమోదు చేసింది. సినీ నటులు విజయ్ దేవరకొండ, రానా, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి తదితరులపై సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ జరపనుంది. సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్, ఇన్ ఫ్లూయెన్సర్లను పీఎంఎల్ఏ కింద విచారించనుంది.

నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం చేసిన వ్యవహారంలో యాంకర్లు, బుల్లితెర నటులు, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల నుంచి సినీ ప్రముఖుల వరకూ అందరిపైనా ఇప్పటికే తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, వైకాపా అధికార ప్రతినిధి శ్యామల, బుల్లితెర నటులు, ఇన్ ఫ్లుయెన్సర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృతాచౌదరి, నయనిపావని, నేహాపఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణుప్రియ,



హర్షసాయి, భయ్యా సన్నీయాదవ్, టేస్టీ తేజ, రీతూచౌదరి, బండారు సుప్రీత తదితరుల పేర్లను ఎఫ్ఐఆర్ లో చేర్చారు. బీఎన్ఎస్ లోని 318(4), 112, రెడ్విత్ 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్లోని 3, 3(ఎ), 4 సెక్షన్లు, ఐటీ చట్టం 2000, 2008లోని 66డి సెక్షన్ల కింద ఈ కేసు నమోదైంది. హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేయనుంది.

చట్టవిరుద్ధ యాప్ లను డౌన్ లోడ్ చేసుకోవాలంటూ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు విస్తృతంగా ప్రచారం చేశారని ఆరోపణలున్నాయి. ఇందుకు వారు భారీగా కమీషన్, పారితోషికం తీసుకున్నారని పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ యాప్ ల కారణంగా అప్పులపాలై అనేక మంది ఆత్మహత్యలు చేసుకోగా, చాలా కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొందని పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.


Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.